

చంద్రబాబు అణచివేత చర్యలతో
ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం

# అఖండ భూమి


AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




మరికొన్ని గంటల్లో ప్రపంచానికి
గుడ్‌న్యూస్.. మార్కో రుబియో వెల్లడి..


ప్రచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 89 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 26-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## మీ బాధ, ఆక్రోశం నేను అర్థం చేసుకోగలను జగన్ రెడ్డి



- ★మెగా డీఎస్సీపై జగన్ వ్యాఖ్యలు
- ★జగన్ ను టార్గెట్ చేసిన మంత్రి లోకేష్
- ★16 వేల మంది టీచర్లను జగన్ అవమానిస్తున్నారని విమర్శ
- ★ఎంపికైన అభ్యర్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ★త్వరలోనే మరో డీఎస్సీ ఇస్తామని వెల్లడి
- ★ఉద్యోగాలను అడ్డుకుంటూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆరోపణ

మెగా డీఎస్సీపై వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం జగన్ పై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ - మిగతా 2 లో

# ప్రజా సేవలకు పాత రూల్స్ అడ్డంకి

- మార్పులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ప్రజలకు సేవలు సులభతరం చేసేందుకు బిజినెస్ రూల్స్ మార్చాలని ఆదేశం
- రోటీన్ పద్ధతులు వీడి, వినూత్నంగా ఆలోచించాలని అధికారులకు సూచన
- రెవెన్యూ, కుల ధ్రువపత్రాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పష్టీకరణ
- అధికారుల పనితీరును అంచనా వేసి చర్యలు తీసుకోవాలని ఆదేశం
- సైబర్ మోసాలను అరికట్టేందుకు పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచన



ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభంగా, వేగంగా అందేలా చూడాలని, ఇందుకు అవసరమైతే 'బిజినెస్ రూల్స్' సవరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అధునాతన టెక్నాలజీ

## నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి



- ❖ప్రభుత్వం నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక మోసం చేసిన డీఎస్సీనా అని జగన్ ప్రశ్న
- ❖డేటీ లీక్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ ద్రోహం చేశారని మండిపాటు
- ❖అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్

ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక నిరుద్యోగులను మోసం చేసిన దగా డీఎస్సీనా అని వైసీపీ అధినేత - మిగతా 2 లో

# రైతులకు తీపి కబురు చెప్పిన తమిళనాడు సీఎం విజయ్

- తమిళనాడులో రైతులకు పంట రుణాల మాఫీ పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం
- సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులకు ఈ పథకం వర్తింపు
- సన్నకారు రైతులకు రూ.50,000 వరకు పూర్తి రుణమాఫీ
- చిన్న, పెద్ద రైతులకు రుణ పరిమాణాన్ని బట్టి పాక్షికంగా మాఫీ
- రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యమని తెలిపిన అధికారులు



తమిళనాడులోని లక్షలాది మంది రైతులకు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రభుత్వం భారీ ఊరట

## చైనా కొత్త రూల్స్

భారత్ 120 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ కల చెదిరిపోనుందా?



- ➢చైనా కొత్త ఎగుమతి ఆంక్షలతో భారత్‌కు ముప్పు
- ➢ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాలపై తీవ్ర ప్రభావం
- ➢2026 నాటికి 120 బిలియన్ డాలర్ల ఎగుమతులే లక్ష్యం
- ➢చైనాపై ఆధారపడటం తగ్గించేలా కేంద్రం వ్యూహాలు
- ➢సొంతంగా విడిభాగాల తయారీ వ్యవస్థ అత్యవసరం

కరోనా మహమ్మారి తర్వాత చైనాకు - మిగతా 2 లో

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై స్పందించిన మల్లికార్జున ఖర్గే



- ➢దేశంలో ఇంధన ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందన్న ఖర్గే
- ➢రోజువారీ దోపిడీ వల్ల ఎవరు బాగుపడుతున్నారని ప్రశ్న
- ➢సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి ప్రభుత్వం పెట్రోల్ జల్లుతోందని విమర్శ

అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతుండటంతో ప్రభుత్వరంగ చమురు సంస్థలు ఆ భారాన్ని వినియోగదారులకు బదలాయిస్తున్నాయి. ఈరోజు మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. దీంతో లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై - మిగతా 2 లో

# 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు

ఫ్రాన్స్‌కు లేఖ సిద్ధం చేసిన భారత్!

- ❖114 రఫేల్ విమానాల కొనుగోలుకు ప్రతిపాదన
- ❖దేశంలోనే 90 విమానాల తయారీకి ప్లాన్
- ❖స్వదేశీ విడిభాగాలపై భారత్ గట్టి పట్టు
- ❖ఇప్పటికే రక్షణ దళాల్లో రఫేల్ సేవలు
- ❖రక్షణ రంగంలో అతిపెద్ద ఒప్పందానికి ముందడుగు



భారత వైమానిక దళాన్ని మరింత శక్తిమంతం చేసే దిశగా రక్షణ శాఖ కీలక ముందడుగు వేసింది. ఫ్రాన్స్ నుంచి మరో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన అధికారిక ప్రతిపాదన లేఖను - మిగతా 2 లో

# డీల్ ఇప్పుడే లేదు: ఇరాన్‌పై ట్రంప్ కొత్త ప్రకటన

- ★ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై మాట మార్చిన డొనాల్డ్ ట్రంప్
- ★డీల్ ఇంకా చర్చల దశలోనే ఉందని తాజాగా వెల్లడి
- ★ఒప్పందం కుదిరే వరకు హర్మూజ్ జలసంధి దిగ్బంధనం కొనసాగింపు
- ★ఇరు దేశాల మధ్య అణు కార్యక్రమంపై ఇంకా విభేదాలు
- ★పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకుపోయిన వేలాది నౌకలు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో శాంతి చర్చలపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఒప్పందం దాదాపు పూర్తయిందని ఆదివారం ప్రకటించిన ఆయన, తాజాగా ఆ మాటకు భిన్నంగా మాట్లాడారు. ఒప్పందం ఇంకా - మిగతా 2 లో

## కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్

పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



- ❖ఎస్ఐఆర్ పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చిన కేటీఆర్
- ❖డూప్లికేట్ ఇట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- ❖బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే నగరంలో 24 గంటల పాటు తాగునీరు ఇస్తామని హామీ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పార్టీ నేతలు, - మిగతా 2 లో

## నీది మిషన్ మోడ్ కాదు కమీషన్ మోడ్

రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు



- ★ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన హరీశ్ రావు
- ★రోహిణి కార్తె వచ్చినా ధాన్యం ఇప్పటికీ కళ్లాల్లోనే ఉందని ఆవేదన
- ★రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్

తెలంగాణలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందగించిందని, ఐకేపీ సెంటర్లలో రైతులు ఇబ్బందులు - మిగతా 2 లో

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వామపక్షాలు

- సీఎంతో సీపీఎం, సీపీఐ బృందాలు వేర్వేరుగా భేటీ
- రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామన్న సీఎం
- ధాన్యం కొనుగోలు, మూసీ ప్రక్షాళన, విద్యారంగంపై వారి మధ్య చర్చ



సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వామపక్షాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సచివాలయంలో

## మీ బాధ, ఆక్రోశం నేను అర్థం చేసుకోగలను జగన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి - తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన టీచర్లను జగన్ అవమానిస్తున్నారని, వారికి లెంపలు వేసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. "మీ బాధ, ఆక్రోశం నేను అర్థం చేసుకోగలను జగన్ రెడ్డి గారు! మీ ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చెయ్యలేదు, జాబ్ క్యాలెండర్ ఊసేలేదు. మేం 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. త్వరలోనే మరో డీఎస్సీ కూడా ఇవ్వబోతున్నాం. మరింత బిగ్గరగా ఏడవడానికి సిద్ధంగా ఉండండి జగన్ గారూ! మీరు టెన్త్ పేపర్లు ఎత్తుకెళ్లిన దొంగ అని, అందరూ అలాగే ఉంటారనుకోవడం చాలా పెద్ద నేరం. అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీలో, నిద్రాహారాలు మాని, చదివి ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన 16 వేల మందిని మీరు అనుమానిస్తున్నారు, అవమానిస్తున్నారు. మెగా డీఎస్సీలో ఎంపికైన టీచర్లు అందరికీ జగన్ గారు లెంపలు వేసుకుని క్షమాపణలు చెప్పాలి. మెగా డీఎస్సీ ఆపాలని 200 కేసులు, గూగుల్, టీసీఎస్ రాకుండా కోర్టులో కేసులు వేయించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా, యువతకు ఉద్యోగాలు లేకుండా వారి భవిష్యత్తు నాశనం చేయాలని చూస్తున్న జగన్ గారూ మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ క్షమించరు" అంటూ లోకేష్ ఘాటుగా స్పందదించారు.

## నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి

మొదటిపేజీ తరువాయి - జగన్ నిలదీశారు. తమ హయాంలో ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి, కావాలనే ఆలస్యం చేస్తూ కొత్త నోటిఫికేషన్‌తో పబ్లిసిటీ చేసుకున్నారని విమర్శించారు. తీరా చూస్తే పేపర్లు లీక్ చేసి, డేటా డిలీట్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ అభ్యర్థులకు పెద్ద ద్రోహం చేశారని మండిపడ్డారు. ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఈ లీకులపై సీబీఐ చేత విచారణ జరిపించాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న ఒక ఎస్ సీఈఆర్టీ (రాజజు=ు) అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఆ వివరాలను డేటాబేస్ నుంచి ఎందుకు డిలీట్ చేశారో, మెరిట్ లిస్టులను ఎందుకు దాచారో, టాపర్ వివరాలను ఎందుకు తొలగించారో స్పష్టం చేయాలన్నారు. కేవలం సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మెసేజ్‌లు పంపి, కలెక్టర్ ఆఫీసుల్లో సెలక్షన్ లిస్టులు పెట్టకపోవడం వెనుక పెద్ద మతలబు ఉందన్నారు. డీఎస్సీలో 'స్పోర్ట్స్ కోటా' పోస్టులను ఒక్కొక్కటి రూ.15 లక్షలకు అధికార పార్టీ నాయకుడే ఇంటికి పిలిచి బేరసారాలు సాగించారని ఆరోపించారు. క్రీడా మైదానంలో అడుగుపెట్టని వారికి కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి ఉద్యోగాలు అమ్ముకున్నారని, ఇది రిక్రూట్‌మెంటా లేక వేలం పాటా అని ధ్వజమెత్తారు. టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారే డీఎస్సీ పరీక్షకూ కన్వీనర్‌గా ఉన్నప్పటికీ... ఉన్నపళంగా ఆయన్ను తొలగించి జాయింట్ డైరెక్టర్‌ను కన్వీనర్‌గా ఎందుకు మార్చాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ మెగా అవినీతిపై చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే లోకేష్‌ను పదవి నుంచి తప్పించి, సీబీఐ దర్యాప్తు కోరి ప్రతిభ గల అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్

మొదటిపేజీ తరువాయి - కార్యకర్తలకు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు నమోదు చేయిస్తున్న దొంగ, డూప్లికేట్ ఓట్ల పట్ల బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క ఓటరును కోల్పోకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా పనిచేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు నిరంతరం తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో తెలంగాణకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని, అదే రీతిలో నగరానికి నిరంతర మంచి నీరు అందించేది కూడా కేసీఆరేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మార్కు పరిపాలనపై పూర్తి అవగాహన ఉండబట్టే, నగర ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలను ఇప్పుడు కాంగ్రెస్ నేతలు ఓపెన్ చేస్తూ... తామే కట్టామంటూ అబద్ధాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో తాము కేవలం అభివృద్ధిపైనే దృష్టి పెట్టామని, అయితే ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తగిన ప్రాధాన్యత, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వామపక్షాలు

మొదటిపేజీ తరువాయి - సీపీఎం, సీపీఐ బృందాలు వేర్వేరుగా సీఎంతో సమావేశమయ్యాయి. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో ఆయా పార్టీల నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు పెంచడం తప్ప కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా తాము కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, మూసీ ప్రక్షాళన, విద్యారంగ అంశాలపైనా వారి మధ్య చర్చ జరిగింది.

### ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇళ్లపై ముఖ్యమంత్రి

ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల కారణంగా హమాలీలు వారి స్వస్థలాలకు వెళ్లారని, దీంతో కొరత ఏర్పడిందని తెలిపారు. ఎండల తీవ్రత కారణంగా మధ్యాహ్నం సమయంలో పని జరగడంలేదని చెప్పారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి, మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. మూసీ నిర్వాసితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు. స్థానికంగానే నివాసాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ఆయా పార్టీలు రాజకీయం చేయకూడదని కోరారు. మూసీ పునరుజ్జీవం చేసి అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మూసీ కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందని అన్నారు. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. విద్యారంగంలో చేపడుతున్న కార్యక్రమాలను వారికి ముఖ్యమంత్రి వివరించారు.ద

## రైతులకు తీపి కబురు చెప్పిన తమిళనాడు సీఎం విజయ్

మొదటిపేజీ తరువాయి - కల్పించింది. సహకార బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న సన్నకారు, చిన్న రైతులకు వర్తించేలా కీలక రుణమాఫీ పథకాన్ని సోమవారం ప్రకటించింది. వ్యవసాయ రుణాలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. సోమవారం చెన్నైలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మంత్రి ఎం. వినోద్, సహకార శాఖ మంత్రి వి. గాంధీరాజ్, ఆర్థిక మంత్రి ఎన్. మరియా విల్సన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎవరికి ఎంత మాఫీ?

ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకం కింద, వివిధ కేటగిరీల రైతులకు రుణ పరిమాణాన్ని బట్టి మాఫీ వర్తిస్తుంది.

సన్నకారు రైతులు: రూ.50,000 వరకు తీసుకున్న పంట రుణాలు పూర్తిగా మాఫీ అవుతాయి. రూ.50,001 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.5,000 నుంచి రూ.40,000 వరకు పాక్షిక మాఫీ లభిస్తుంది.

చిన్న రైతులు: రూ.50,000 వరకు తీసుకున్న రుణాలపై 50 శాతం మాఫీ వర్తిస్తుంది. రూ.50,001 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.5,000 నుంచి రూ.20,000 వరకు ఉపశమనం కల్పించారు.

పెద్ద రైతులు: సహకార బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న అర్హులైన పెద్ద రైతులకు ఈ పథకం కింద రూ.5,000 మాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

ఈ రుణమాఫీ పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని, వ్యవసాయ రంగానికి ఇది ఎంతో చేయూతనిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## డీల్ ఇప్పుడే లేదు: ఇరాన్‌పై ట్రంప్ కొత్త ప్రకటన

మొదటిపేజీ తరువాయి - చర్చల దశలోనే ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్'లో ఓ పోస్ట్ చేశారు. "చర్చలు సక్రమంగానే సాగుతున్నాయి. కానీ ఒప్పందం విషయంలో తొందరపడబోము. చర్చలకు తగినంత సమయం తీసుకోవాలని మా అధికారులకు సూచించాను" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ ఓ కొలిక్కి వచ్చేంత వరకు హర్మూజ్ జలసంధిలో ఇరాన్ నౌకల దిగ్బంధనం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అణు కార్యక్రమం, యురేనియం నిల్వలు, ఆంక్షల ఎత్తివేత వంటి ప్రధాన అంశాలపై ఇరు దేశాల మధ్య ఇంకా భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు తెలుస్తోంది. ట్రంప్ తాజా ప్రకటనతో ముడి చమురు రవాణా సాధారణ స్థితికి రావడం ఇప్పట్లో సాధ్యం కాదని తేలిపోయింది. యుద్ధం మొదలైనప్పటి నుంచి పర్షియన్ గల్ఫ్‌లో దాదాపు 2,000 నౌకలు చిక్కుకుపోయాయి. ఒకవేళ హర్మూజ్ జలసంధిని తెరిచినా, ఆ ప్రాంతంలో అమర్చిన సీమైన్స్ ను తొలగించడం, షిప్పింగ్ సంస్థలకు భద్రతపై నమ్మకం కలగడం వంటి అంశాల కారణంగా నౌకాయానం సాధారణ స్థితికి రావడానికి చాలా సమయం పట్టే అవకాశం ఉంది.

# ప్రజా సేవలకు పాత రూల్స్ అడ్డంకి

మొదటిపేజీ తరువాయి - అందుబాటులో ఉన్నప్పుడు, పాత నిబంధనల పేరుతో అనవసర జాప్యం చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ), వివిధ శాఖల కార్యక్రమాల అమలుపై నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా అవసరమైన మార్పులు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "రోటీన్ పద్ధతుల్లో పనిచేసే విధానానికి కాలం చెల్లింది. అధికారులు, ఉద్యోగులు వినూత్నంగా ఆలోచించి, ప్రజలకు సేవలను ఎలా సులభతరం చేయాలో చూడాలి. కేవలం పనిచేయడమే కాదు, క్షేత్రస్థాయిలో సరైన ఫలితాలు చూపించడం కూడా అంతే ముఖ్యం" అని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, సేవలపై క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నామని, దాని ఆధారంగానే అధికారుల పనితీరును అంచనా వేయాలని చెప్పారు. "బాగా పనిచేసే అధికారులను అభినందిద్దాం, పనితీరు సరిగా లేని వారికి ఓరియెంటేషన్ తరగతులు నిర్వహిద్దాం" అని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ప్రణాళికా శాఖ నుంచి నియమించిన నోడల్ అధికారుల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే కొంత సమయం గడిచింది. ఇంకా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టండి" అని ఆదేశించారు. ముఖ్యంగా కుటుంబ తగాదాల కారణంగా ఉత్పన్నమయ్యే రెవెన్యూ వివాదాల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, గొడవల వల్ల కలిగే నష్టాలను వివరించి, వారిని ఒప్పించాలని సూచించారు. మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాటిని ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖలు తమ పూర్తి సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందించాలని, సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక అధికారిని నియమించాలని సీఎం సూచించారు. అన్ని స్థాయిల్లోని ఆసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నీది మిషన్ మోడ్ కాదు కమీషన్ మోడ్

మొదటిపేజీ తరువాయి - ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన ఆయన, వరి ధాన్యాన్ని పరిశీలించి అక్కడి రైతుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. రైతులకు సాగునీరు, కరెంట్, యూరియా అందించడం దగ్గరి నుంచి పండిన పంటను సేకరించే వరకు ప్రభుత్వం ప్రతి దశలోనూ పూర్తిగా ఫెయిల్ అయ్యిందని హరీశ్ రావు విమర్శించారు. రోహిణి కార్తె ప్రవేశించినా సరే, ఇప్పటికీ ధాన్యం కల్లాల్లోనే ఉండిపోవడం, రైతులు ఎండనక వాననక అరిగోస పడటం రాష్ట్ర చరిత్రలో ముందెన్నడూ చూడలేదన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "మొన్నేమో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని చెప్పి, ఇప్పుడు కేవలం 70 లక్షల మెట్రిక్ టన్నులే కొంటాం అనడం ఎంతవరకు సబబు? రాష్ట్రంలో కోటి మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే.. మిగిలిన 30 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలి?" అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం ఆపి, వారి మెడలు వంచైనా సరే ధాన్యం సేకరించాలని డిమాండ్ చేశారు. "తాలు పెడితే తోలు తీస్తా" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో సిద్దిపేట నియోజకవర్గంలోనే క్వింటాల్‌కు ఏకంగా 5 కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని, ఈ జాప్యం వల్ల వరి కుప్పలపైనే గుండెలు బాదుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ధాన్యాన్ని 'మిషన్ మోడ్'లో కొంటున్నామనే సీఎం వ్యాఖ్యలను తిప్పికొడుతూ.. ఇది మిషన్ మోడ్ కాదు, పూర్తిగా 'కమీషన్ మోడ్' అని ఆరోపించారు. నిన్న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ధాన్యం కొనుగోలుపై స్పష్టమైన నిర్ణయం వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. 45 రోజుల్లో రైతుబంధు నిధులు వేస్తామని దేవుడి మీద ఒట్టు వేసి, 60 రోజులు గడిచినా వేయకుండా మాట తప్పారని, రేవంత్ రెడ్డి కేవలం ఒక "పేపర్ టైగర్" మాత్రమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి తన ఢిల్లీ ట్రిప్పులను పక్కనబెట్టి, కల్లాల్లో ఉన్న వడ్లను తరలించడానికి లారీల ట్రిప్పులను పెంచాలని హితవు పలికారు. రాజకీయ విమర్శలు పక్కనబెట్టి రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని హరీశ్ రావు హెచ్చరించారు. ఒకటి రెండు రోజుల్లో కొనుగోళ్లలో మార్పు రాకపోతే, స్వయంగా తానే సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నాకు దిగుతానని స్పష్టం చేశారు. అలాగే వేలాది మంది రైతులతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు.

# చైనా కొత్త రూల్స్

మొదటిపేజీ తరువాయి - ప్రపంచానికి ఒక సరికొత్త గ్లోబల్ తయారీ కేంద్రంగా ఎదగాలని భారత్ గట్టిగా ప్రయత్నిస్తూ వస్తోంది. అందుకు అనుగుణంగా పరిశ్రమలు సిద్ధమవుతున్న తరుణంలో చైనా తన సరఫరా గొలుసుపై (సప్లై చైన్) పట్టును మరింత బిగించింది. ఆ దేశం తాజాగా తీసుకొచ్చిన కొత్త ఎగుమతి నిబంధనల వల్ల భారత్‌లో ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాలు భారీ కుదుపునకు లోనయ్యే అవకాశాలు ఉన్నాయి.

### 'డిక్రీ 834, 835' అస్త్రం

చైనా ప్రభుత్వం 'స్టేట్ కౌన్సిల్ డిక్రీ 834, 835' పేరుతో కొత్త నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఆధునిక సాంకేతికత, కీలక యంత్రాలు, ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. తమ ఫ్యాక్టరీలను వేరే దేశాలకు తరలించే కంపెనీలు లేదా అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఈ కొత్త రూల్స్ ఉన్నాయి. భారత్‌లోని ఎలక్ట్రానిక్స్ రంగం ఇప్పటికీ చైనా యంత్రాలు, ముడి సరకులపైనే ఎక్కువగా ఆధారపడటం వల్ల మన కంపెనీల్లో ఇప్పుడు తీవ్ర ఆందోళన మొదలైంది.

### ఎలక్ట్రానిక్స్ కలలకు బ్రేక్ పడేనా?


భారతదేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 2015లో 8.6 బిలియన్ డాలర్ల నుంచి 2025 నాటికి 47 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయి. ఈ 2026 చివరి నాటికి దీన్ని ఏకంగా 120 బిలియన్ డాలర్లకు చేర్చాలని కేంద్ర ఐటీ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే యాపిల్ సప్లయర్స్ విస్తరణ, సెమీకండక్టర్ ప్లాంట్ల వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు కావలసిన కీలక విడిభాగాలను చైనా అడ్డుకుంటే ఈ లక్ష్యం నెరవేరడం కష్టంగా మారుతుంది. కార్ల తయారీ రంగంలో కూడా దాదాపు 26 శాతం హైవాల్యూ ఎలక్ట్రానిక్స్ విడిభాగాలు చైనా నుంచే వస్తున్నాయి.

### కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?

చైనా చర్యలపై కేంద్ర రక్షణ, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. చైనా లాంటి కొన్ని నిర్దిష్ట దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి రంగాల వారీగా పెట్టుబడి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి రూ.33,660 కోట్లతో 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' కింద రాబోయే మూడేళ్లలో 50 ఇండస్ట్రియల్ పార్కులను ప్రారంభించాలని కేంద్రం ప్లాన్ చేస్తోంది.

### అసెంబ్లింగ్ కాదు.. సొంతంగా ఎదగాలి

చైనా ఆంక్షలు భారత్‌కు ఒక రకంగా హెచ్చరిక లాంటివని పరిశ్రమ నిపుణులు అంటున్నారు. మనం కేవలం వేరే దేశాల విడిభాగాలను తెచ్చి ఇక్కడ బిగించే స్థాయి నుంచి బయటకు రావాలని సూచిస్తున్నారు. గుజరాత్‌లో భారీ యాక్టివ్ ఎల్ఈడీ డిస్‌ప్లే ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన ఎల్ఈడీఎక్స్ లాంటి కంపెనీలు ఇప్పటికే స్వదేశీ ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాయి. కేవలం చైనాను రీప్లేస్ చేయడం మాత్రమే కాకుండా, భారత్ స్వయంసమృద్ధి సాధిస్తేనే గ్లోబల్ మార్కెట్‌లో నమ్మకమైన భాగస్వామిగా ఎదగగలదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.



## ఒక్క రక్తపు చుక్కతో క్యాన్సర్ నిర్ధారణ.. సరికొత్త పరికరాన్ని అభివృద్ధి చేసిన చైనా పరిశోధకులు

**10 వేల రెట్లు ఎక్కువ కచ్చితత్వం**

క్యాన్సర్ నిర్ధారణలో వైద్యులు ప్రస్తుతం ఉపయోగిస్తున్న వైద్య పరికరాల పరిమాణం చాలా పెద్దది. చైనా సైంటిస్టులు.. దీనిని చేతిలో పట్టే ఒక పరికరంగా కుదించగలిగారు. 'నానోఫోటోనిక్ బయోసెన్సింగ్' అనే పరికరాన్ని చైనాలోని (హాంగ్‌జౌ) 'వెస్ట్‌లేక్ వర్సిటీ' సైంటిస్టులు తయారుచేశారు. దీనిపై 'నేచర్ ఫొటోనిక్స్' జర్నల్ కథనం ప్రకారం, ఒకే ఒక్క రక్తపు చుక్కను తీసుకొని.. 'నానోఫోటోనిక్ బయోసెన్సింగ్' పరికరం అత్యంత కచ్చితమైన ఫలితాన్ని ఇస్తుంది. సంప్రదాయ పద్ధతుల్లో ఉండే కచ్చితత్వంతో పోల్చితే.. దీంట్లో 10,000 రెట్లు ఎక్కువ కచ్చితత్వంతో క్యాన్సర్‌ను గుర్తించొచ్చు. మన శరీరంలో క్యాన్సర్ ఉందా? లేదా? అన్నది చెప్పేది రక్తమే. దీంట్లో వచ్చిన మార్పులను గుర్తించడానికి కాంతి కిరణాలను ఉపయోగిస్తారు. దీనిని విశ్లేషించడానికి చైనా శాస్త్రవేత్తలు ప్రత్యేకమైన 'త్రీడీ చిప్'ను ఉపయోగించారు. రక్తంలోని సూక్ష్మమైన మార్పును గుర్తించటంలో 'నానోఫోటోనిక్ బయోసెన్సింగ్' పరికరానికి ఈ త్రీడీ చిప్ దోహదపడుతుంది.

## 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు

మొదటిపేజీ తరువాయి - కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. రాబోయే కొన్నిరోజుల్లోనే దీన్ని ఫ్రాన్స్ ప్రభుత్వానికి పంపించనున్నట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి.

### భారత్‌లోనే 90 విమానాల తయారీ

ఈ భారీ రక్షణ ఒప్పందంలో భాగంగా దాదాపు 90 యుద్ధ విమానాలను 'మేకిన్ ఇండియా' కింద ఇక్కడే తయారు చేయనున్నారు. ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్, ఓ భారతీయ భాగస్వామ్య సంస్థతో కలిసి వీటిని మనదేశంలోనే ఉత్పత్తి చేస్తుంది. మిగిలిన విమానాలను మాత్రం నేరుగా ఫ్రాన్స్ నుంచి ఎగిరివచ్చే (ఫ్లై-అవే) స్థితిలో దిగుమతి చేసుకుంటారు. మన లేఖకు ఫ్రాన్స్ స్పందించిన తర్వాత అధికారికంగా టెండర్ ప్రక్రియ ముందుకు సాగుతుంది.

### దేశీయ విడిభాగాలకు భారత్ పట్టు

భారతదేశ రక్షణ అవసరాలకు సరిపోయేలా ఈ రఫేల్ విమానాల్లో కనీసం 50 శాతం మేర స్వదేశీ సాంకేతికత, విడిభాగాలనే ఉపయోగించాలని ఢిల్లీ గట్టిగా పట్టుబడుతోంది. ఈ రఫేల్ ఉత్పత్తి ప్రక్రియలో భారతీయ కంపెనీల పాత్రను మరింత విస్తృతం చేయాలని ఫ్రాన్స్‌ను కోరింది. భవిష్యత్తులో జరగబోయే రక్షణ సహకారాలు కేవలం కొనుగోళ్లకే పరిమితం కాకుండా, ఇరు దేశాలు కలిసి డిజైన్, అభివృద్ధి చేసేలా ఒప్పందాలు ఉండనున్నాయి.

### తగ్గనున్న నిర్వహణ ఖర్చులు

భారత వైమానిక దళంలో ఇప్పటికే 36 రఫేల్ యుద్ధ విమానాలు సేవలందిస్తున్నాయి. అలాగే నౌకాదళం కోసం మరో 26 రఫేల్-ఎమ్ విమానాల కొనుగోలు ప్రక్రియ కూడా నడుస్తోంది. ఇప్పటికే మనదేశంలో రఫేల్ విమానాలకు సంబంధించిన మెయింటెనెన్స్, శిక్షణ మౌలిక వసతులు ఉండటం వల్ల, మరిన్ని కొత్త విమానాలు వస్తే వాటి రవాణా, నిర్వహణ ఖర్చులు, పైలట్ల శిక్షణ వ్యయం భారీగా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

### ఆమోదమే తరువాయి

ఈ కొనుగోలు ప్రతిపాదనకు 'డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్' ఇప్పటికే ప్రాథమిక క్లియరెన్స్ ఇచ్చింది. ఇప్పుడు పంపించబోయే లేఖకు ఫ్రాన్స్ నుంచి ధరలు, డెలివరీ సమయం, లాజిస్టిక్స్ మద్దతు వంటి వివరాలతో సమాధానం వస్తుంది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య తుది చర్చలు జరుగుతాయి. ఈ రక్షణ ఒప్పందంపై సంతకాలు చేయడానికి ముందు ప్రధాని నేతృత్వంలోని 'క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ' తుది ఆమోదం తెలపాల్సి ఉంటుంది.

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై స్పందించిన మల్లికార్జున ఖర్గే



మొదటిపేజీ తరువాయి - డీజిల్‌పై రూ.2.86 చొప్పున పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు గత రెండు వారాల్లో పలుమార్లు పెరిగాయి. దీంతో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.102.12, లీటర్ డీజిల్ రూ.95.25గా, హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది. పెట్రోల్, డీజిల్ పెరుగుదలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఇంధన ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. రోజువారీ దోపిడీ వల్ల ఎవరు బాగుపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. రెండు వారాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగుసార్లు పెరిగాయని మండిపడ్డారు. 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41గా ఉంటే ఇప్పుడు రూ.102.12కు చేరుకుందని గుర్తు చేశారు. రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదని హెచ్చరించారు. గత పన్నెండేళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ షేర్లు పెరిగినట్లు చెప్పారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం బీజేపీ నైజమని విమర్శించారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తోందని అన్నారు.

అఖండ భూమి
మంగళవారం 26-05-2026

# గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేరుతో భారీ కుంభకోణం...!

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి



**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా మే 25 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యాలతో ఉత్తమమైన చికిత్స పొందిన పేదల కు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి అన్నారు..సోమవారం నాడు నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం కస్తాల గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కులమతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా పేదలకు అండగా ఉంటూ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు అందిస్తున్నారు..గత ప్రభుత్వంలో పేదలకు అందాల్సిన సీఎం రిలీఫ్ ఫండ్ లో కూడా కుంభకోణాలకు పాల్పడి ప్రభుత్వ ఖజానాకు గండిపెట్టిన ఘనత అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి బిఆర్ఎస్ పార్టీల కు దక్కుతుంది, అని అన్నారు..అంతేకాకుండా ఈ నియోజకవర్గంలో పేదలు అనారోగ్యంతో బాధపడి ప్రైవేట్ ఆసుపత్రులలో చూపించుకొని సీఎంఆర్ఎఫ్ అప్లై చేసుకోవడానికి పోతే మా పార్టీకి వస్తేనే లేకపోతే మాకు సహకరిస్తేనే సి.ఎంఆర్.ఎఫ్ ఇప్పిస్తామని చెప్పిన ఘనత గత ప్రభుత్వ పాలకులది..అంతేకాకుండా కింది స్థాయి నాయకుల వ్యక్తిగత కోపాలతోటి సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా పేదలకు సహాయం అందకుండా వారిపొట్ట కొట్టిన ఘనత గత పాలకులదని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు...

## మునుగోడులో రూ.92 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!

కస్తూర్బా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ఆదేశం!

ఫుడ్ స్టోరేజ్ భవనం, కస్తూర్బా స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన







**ప్రతినిధి కురుపాటి గణేష్ మునుగోడు మండలం మే 25 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మరియు మండల కేంద్రంలో 30 లక్షల వ్యయంతో నిర్మించబోయే ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవనాలకు శంకుస్థాపన చేసిన మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..అనంతరం మునుగోడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రహరీ గోడ నిర్మించే స్థల పరిశీలనతో పాటు, కస్తూర్బా కళాశాల భవనాన్ని కస్తూరిబా పాఠశాలలో వంటగది, డైనింగ్ హాలు, తరగతి గదులు, టాయిలెట్స్ ను పరిశీలించి..విద్యార్థినులు ఇబ్బంది పడకుండా పలు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు తెలిపారు..ఇపుడు ఉన్న టాయిలెట్స్, స్నానపు గదులతో పాటు డ్రెస్సింగ్ రూమ్స్ కూడా ఉండాలని, వంటగది పక్కనే వంట సామాను స్టోర్ చేసే గది దాని పక్కనే డైనింగ్ హాల్ ఉండే విధంగా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు..కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి అవసరం ఉన్నదని..ప్రస్తుతం ఉన్న వాటితో పాటు చేయాల్సిన పనులకు సంబంధించిన జాబితా రూపొందించాలని వ్యక్తిగత సిబ్బందికి ఆదేశించారు..ఎమ్మెల్యేతో పాటు నల్లగొండ జిల్లా డిఈఓ బిక్షపతి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కస్తూరిబా పాఠశాల సిబ్బంది ఉన్నారు...

## రైతుల కోసమే ప్రజా ప్రభుత్వం...!

10 రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు రైతన్నలకు ఊరట..అంకిరెడ్డిగూడెంలో 1.5 లక్షల క్వింటాళ్ల సామర్థ్యం గల ప్రైవేట్ గోదాం కేటాయింపు!







**ప్రతినిధి కురుపాటి గణేష్ చౌటుప్పల్ న్యూస్ మే 25 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చొరవతో 12 వేల మెట్రిక్ టన్నుల (3 లక్షల బ్యాగుల) కెపాసిటీ గల ప్రైవేట్ గోదామును రైతుల ధాన్యం నిలువ చేయడానికి కేటాయింపు, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం లో రైతులకు కేటాయించిన ప్రైవేటు గోదామును పరిశీలించిన స్థానిక మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్ లక్షా యాభై వేల క్వింటా ల సామర్థ్యం గల ప్రైవేట్ గోదామును రైతుల వరి ధాన్యం నిలువ చేయడానికి తీసుకుంటున్నాం, వచ్చే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించాం, ధ్యానం సేకరణ పై ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దల తో, ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం, చౌటుప్పల్ మండలంలో రెండు రెట్లు, నారాయణపూర్ మండలంలో నాలుగు రెట్లు ఎక్కువ ఈసారి ధాన్యం దిగుమతి పెరిగింది..ధాన్యం దిగుబడి ఎక్కువ పెరగడం, హమాలీల కొరత, కొందరు మిల్లర్ల వ్యవహారం తో ధాన్యం సేకరణ ఆలస్యమైన మాట వాస్తవం ప్రభుత్వం తరపున రైతులకు క్షమాపణ చెబుతున్న రాత్రింబవళ్లు కష్టపడి రైతులకు సపోర్ట్ గా ఉండాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది రాబోయే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేస్తామని మాట ఇస్తున్న ఎక్కువ నిలువ సామర్థ్యం ఉన్న ప్రైవేటు గోదాములను కూడా రైతుల కోసం మాట్లాడి తీసుకుంటున్నాం...

# నవనాథ పురం నూతన కార్యవర్గానికి సన్మానం

-సన్మానించిన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సిఏ ఈరవత్రి రాజశేఖర్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం లోని నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగామోహన్, కార్యదర్శి మ్యాకల దినేష్, ఉపాధ్యక్షుడు శికారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు సాత్ పుతే శ్రీనివాస్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సలహాదారుడు బారడ్ గణేష్, కార్యవర్గ సభ్యుడు తమ్మె వినోద్ లకు ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సీఏ ఈరవత్రి రాజశేఖర్ శాలువాలతో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

### స్థానిక నాయకులకే పట్టం కట్టండి

వచ్చే శాసనసభ ఎన్నికలలో స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న వారికే ఓట్లు వేసి పట్టం కట్టాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ చెప్పారు. గెలుపొందిన తర్వాత స్థానికంగా ఉండక పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఫోన్ల ద్వారా సమస్యలు వినే నాయకులు అవసరం లేదన్నారు. అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కరించే స్థానిక నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిది కాబట్టి దాన్ని ప్రజలందరూ సక్రమంగా సద్వినియోగం చేసుకొని తమకు అందుబాటులో ఉండే సరైన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రాంప్రసాద్, కొండి , మానేటి లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో పనిచేసే వయసు పైబడిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం కల్పించాలి

మున్సిపల్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు పూజారపు రాజన్న..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 25 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ లో పనిచేసే పేద కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం మున్సిపల్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజన్న ఆధ్వర్యంలో కార్మికులతో చర్చించారు. అలాగే 60 సంవత్సరాలకు పైబడిన వారి స్థానంలో వారిని కొనసాగించాలని తీర్మానించడం జరిగింది. లేకపోతే వారి కుటుంబం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని సిఐటియూ యూనియన్ గా మేము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ప్లాంటేషన్ వాటర్ వర్క్ నందు స్థానిక సమస్యలపై కార్మికులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. పని భారం కూడా చాలా పెరిగి, వెంటనే పని భారం తగ్గించి మ్యాన్ పవర్ తగ్గడం వలన మన మున్సిపాలిటీ శానిటేషన్ వాటర్స్ ఏమీలేవు అవి కలలేగానే అన్ని పరికరములు ఉన్నా కూడా జెసిబి, డోజర్ ట్రాక్టర్, డ్రిల్లింగ్ మిషన్ ,ఇన్ని పరికరాలు ఉన్నాగాని అవి పని చేయడం లేదని అధికారులు చెప్పి కార్మికులతో పనిచేయడం సరికాదని అన్నారు. యూనియన్ తరపున మేము డిమాండ్ చేస్తూ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కందారపు రాజనర్స్ గారి ఆధ్వర్యంలో కమిటీ నిర్ణయం మేరకు కమిటీలో కూడా ఒకరికి చోటు కల్పించడం జరిగిందని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ వాటర్ వర్క్స్ ప్రధాన కార్యదర్శిగా నర్సింగరావుని కందరపు రాజనర్సు ఆధ్వరర్యలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియమక పత్రం కూడా అందించారు. కార్మికుల సంక్షేమానికి నా వంతు కృషి చేస్తానని నా సాయి శక్తుల పోరాడి కార్మికుల సమస్యలు ముందుండి భుజాలపై మోస్తూ, వారి వెన్నంటూ ఉండి కార్మికుల సమస్యలు నా ఇంటి సమస్యల భావిస్తూ వారికి న్యాయం చేస్తానని నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో వాటర్ మున్సిపల్ అధ్యక్షులు మిర్జా ఫయాజ్ బేగ్ ,పోతారం ప్రభాకర్, ప్రభు సాయి, ఏ రాజు ,ముధం కృష్ణ, అబ్బాస్, ఇస్మాయిల్, కడెం రాజయ్య సర్కిల్ నాగరాజ్ ,సర్దార్ ,అన్నేపల్లి, శ్రీనివాస్ ,మౌలానా, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# నకిలీ పత్తి విత్తనాల నిందితుల అరెస్టు

30 కేజీల పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

నలుగురు కొనుగోలుదారులు,పరారీలో సూత్రధారి



**బెల్లంపల్లి మే 25(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రోజున నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ తెలిపారు.సోమవారం తాండూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ..రెచిని గ్రామ శివారులో ఉన్న బ్రిడ్జి వద్ద బైక్ మీద రోళ్ళపాడు నుండి రెచినికి నకిలీ పత్తి విత్తనాలను తెచ్చి కొనుగోలు దారులకు ఇస్తున్నారన్న పక్క సమాచారం రావడంతో తాండూర్ ఎస్సై కే.ప్రసాద్ అలాగే కొండలే సుష్మ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ తాండూర్ తన సిబ్బందితో కలిసి వెళ్లి రెచిని శివారులో తనిఖీ చేయగా బైక్ మీద సంచిలో తెస్తున్న నకిలీ పత్తి విత్తనాలు లభ్యమైనట్లు గుర్తించారన్నారు.సుమారుగా 30 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని, రోళ్ళపాడు రెచిని గ్రామాలకు చెందిన గోగర్ల మల్లేష్ (39)రోళ్ళపాడు,తక్కలపల్లి గ్రామం,రెబ్బెన మండలం,ముక్క శ్రీకాంత్ (26)రెచిని గ్రామమ,తాండూర్ మండలం,

### గాండ్ల మహేష్ (34)నివాసం

కూర్మ వాడ,రెచిని గ్రామం,తాండూర్ మండలం,పిడుగు లక్ష్మణ్ (28)నివాసం జెడ్పి హై స్కూల్ రోడ్డు,రెచిని గ్రామం,తాండూర్ మండలం,వీటిని చీరాలకు చెందిన తిరుమలశెట్టి రామకృష్ణ(52)నివాసం ప్రకాశం జిల్లా,ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన అతను అతని పొలాలను కౌలు చేసే మల్లేశ్ ద్వారా మోటార్ సైకిల్ మీద తీసుకొని వచ్చి రెచిని గ్రామస్థులు కు ఇస్తుండగా పట్టుకున్న ట్లు ఎసిపి వెల్లడించారు.నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలు న్నాయని,అదే విధంగా ఈ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు.అందువల్ల రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని అదేవిధంగా లైసెన్సు అనుమతి పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదును తప్పకుండా తీసుకోవాలని అన్నారు.రైతులు దళారుల మాయమాటలు నమ్మి ఈ నకిలీ విత్తనాల బారి నుండి మోసపోకుండా ఉండాలని పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలను కూడా పెట్టడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగాని అమ్ముతున్నట్లు గాని సమాచారం తెలిస్తే పోలీస్ వారికీ తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎసిపి తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య,కొండలే సుష్మ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్,ఎస్సై ప్రసాద్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు...

## గుర్తుతెలియని మగ మృతదేహం లభ్యం




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం మామిడిపల్లి చౌరస్తాలో గల ఒక మడిగెలో గుర్తుతెలియని మగ వ్యక్తి దేహం ఉందని సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అతని వయసు 40-45 సంవత్సరాలు ఉంటాయని శరీరం ఉబ్బిపోయి ఉందని, మృతదేహంపై ఎరుపు రంగు చొక్కాపై తెలుపు రంగు గీతాలు ఉన్నాయని ఇట్టి మతదేహాన్ని శవపంచనామా నిర్వహించి, మృతదేహాన్ని ఒక ప్రభుత్వ ఆసుపత్రి లోని మార్చురీ నందు భద్రపరచామని సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు సీఐ 8712659858 లేదా ఎస్సై-8712577701 లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712659752 నెంబర్లకు ఫోన్ చేసి తెలపాలని పోలీసు శాఖ వారు కోరారు.

## ఢిల్లీ : జూన్ 1 నుంచి జులై 12 వరకు సుప్రీంకోర్టుకు వేసవి సెలవులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 25 (అఖండ భూమి న్యూస్):** సెలవుల్లో రోజుకు 4 బెంచ్‌లు పనిచేస్తాయంటూ నోటిఫికేషన్ విడుదల చేసిన సుప్రీంకోర్టు. సెలవుల్లో అత్యవసర కేసులను విచారించనున్న 4 బెంచ్‌లు. కోర్టు పాక్షికంగా పనిచేసే రోజుల్లో బెంచ్‌ల షెడ్యూల్ విడుదల చేసిన సుప్రీంకోర్టు రిజిస్ట్రీ.

## ఈ ఎస్ టి ఐ మేడం మాకొద్దు..?

-మేడం దుర్భాషలు భరించలేము..?

-మేడం పెట్టే టార్చర్ ను తట్టుకోలేము..

-ఆర్టీసీ కార్మికుల ఆవేదన..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ సీనియర్ ట్రావెల్ ఇన్స్పెక్టర్ (ఎస్ టి ఐ) మేడం మాట్లాడే దుర్భాషలు భరించలేమని, తిట్టే తిట్లు తట్టుకోలేమని ఆర్మూర్ ఆర్టీసీ కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఒక మహిళ అయ్యుండి మహిళల పట్ల అందరి ఎదుట దుర్భాషలాడి అవమాన పరుస్తుందని, మహిళల అవసరాలకు వాష్ రూమ్ కు వెళ్లిన కఠినంగా ప్రవర్తిస్తుందని, మహిళలనే కాకుండా మగ కార్మికులపై సైతం దురుసుగా మాట్లాడుతుందని ఆర్టీసీ కార్మికులు ఆరోపిస్తున్నారు. స్పెషల్ ఆఫ్ ఉన్న రోజు ఇతర కార్యక్రమాలు పెట్టుకుంటే స్పెషల్ డ్యూటీ చేయాలని ఎస్ టి ఐ మేడం లేడీ హిట్లర్ తరహాలో ఆదేశిస్తుందని ఓ కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు. డ్యూటీలు వేయాలంటే మేడం గంటల తరబడి నిలబెడుతుందని ఆవేదన పడుతున్నారు. ఈ విషయాలను బయట చెప్పుకుంటే మళ్లీ ఏం శిక్ష వేస్తుందోనని కార్మికులు భయపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ (ఆర్ ఎం) ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎస్ టి ఐ మెడను వేరే చోటికి బదిలీ చేసి విముక్తిని ప్రసాదించాలని కోరుతున్నారు.

# ఎమ్మెల్యే సొంత నిధులు తీసుకువచ్చి, మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించాలి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 25 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కామారెడ్డి మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేంకట రమణా రెడ్డి సమావేశం నిర్వహించారు. ఆ సమావేశం వెనుక అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసి రివ్యూ మీటింగ్ పెడితే బాగుంటుండేదని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఒక ఆరు ఎకరాల ఒక వెంచర్ కు ఛార్జీ తీసుకున్న 3 రోజులకే కమిషనర్ అనుమతులు ఇచ్చారు. అంత తొందరగా ఇవ్వాల్సిన అవసరం ఏముంది అని ఆరోపించారు. నిజామాబాద్ వ్యక్తులకు చెందిన వ్యక్తుల వెంచర్ కు ఉటావుటిన అనుమతులు ఇప్పించి వారితో స్వలాభం పొంది ప్రభుత్వ స్కూళ్లకు బెంచీలు పంపిణీ చేశారు. గత వర్షాకాలంలో భారీ వర్షాలకు కూల్చిన రోడ్డు డివైడర్లను తిరిగి నిర్మించే పనులు ఎమ్మెల్యే చేయడం లేదు అన్నారు. హిందూ స్మశానవాటిక నిర్మాణానికి అన్ని సంఘాల వారితో మాట్లాడి ,అభివృద్ధికి నేను కృషి చేస్తుంటే కొంత మంది ఈ మంచి పనికి కొందరు కలిసి రావడం లేదు అన్నారు. ఎవరైతే హిందువుల ఓట్లతో గెలిచినారో వారే ఈ హిందూ శ్మశాన వాటిక నిర్మాణానికి కలిసి నడవడం లేదు అని ప్రశ్నించారు. కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రభుత్వ సలహాదారుగా, ఎమ్మెల్యేగా ఉన్నవారు హిందూ శ్మశాన వాటికలో అభివృద్ధికి అడ్డుపడుతున్నారు అని ఆరోపించారు. పది రోజుల్లో జిల్లా కలెక్టర్ ను కలిసి శ్మశాన వాటిక అభివృద్ధికి అనుమతి ఇవ్వాలని కోరబోతున్న అందుకు మిగతా నాయకులు కలిసి రావాలి, లేదంటే అన్ని కుల సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో అక్రమ కట్టడాలను అడ్డుకునే స్థితిలో కామారెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులు లేరు అన్నారు. వారం రోజుల్లో పట్టణంలో కట్టిన అక్రమ కట్టడాలను కూల్చకపోతే ఆ కట్టడాల వద్దనే మీడియా సమావేశం పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలవైపు ఎమ్మెల్యే వెళ్లిన దాఖలాలు లేవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పి సి సి) ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిడుగు మమత, సాయిబాబు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్, గడ్డమీది మహేష్, తాటి ప్రసాద్ లావణ్య, క్రెడా అధ్యక్షులు నర్సాగౌడ్,మాజీ కౌన్సిలర్లు, సలీం,చాట్ల వంశీ, రంగ రమేష్ గౌడ్, కామారెడ్డి సేవాదళ్ యూత్ అధ్యక్షులు, నర్సుల మహేష్, బల్ల శ్రీనివాస్, మెహర్ బాబా గౌడ్, అరుణ్, రాహుల్, శశి, ఆకాష్. ఉన్నారు.

# పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్రంలో వేగవంతమైన, సుస్థిరాభివృద్ధి : ప్రత్తిపాటి

యడ్లపాడు స్పైసెస్ పార్క్, ఎం.ఎస్.ఎం.ఈ పార్కులను వేగంగా అభివృద్ధి చేస్తాం : ఎంపీ లావు

ఎం.ఎస్.ఎం.ఈ గ్రోత్ సమ్మిట్ 2026లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా వర్చువల్ గా జరిగిన యడ్లపాడు శ్రీ అగ్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ శంకుస్థాపన.

కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి మూలస్తంభాల్లా నిలిచారు.

2017లో ఈ పార్క్ ఏర్పాటుకు బీజం పడగా, తాను మంత్రిగా ఉన్నప్పుడే భూ కేటాయింపులు జరిపాం

అటవీశాఖ, కేంద్ర ప్రభుత్వ అనుమతులు జాప్యమే ఇంత ఆలస్యానికి కారణం

యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లో ఉపాధి కల్పనలో స్థానిక యువతకే తొలిప్రాధాన్యత యడ్లపాడు, స్పైసెస్, ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ల్ని వేగంగా అభివృద్ధి చేస్తాం : ఎంపీ లావు.

విశాలమైన, సౌకర్యవంతమైన రోడ్డు మార్గమే ఈ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేస్తుంది

ప్రతి మండలంలో 4, 5 పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు కానున్నాయి

వాటి నిర్వహణ బాధ్యతలు స్వయం సహాయ సంఘాలకే అప్పగిస్తాం





**చిలకలూరిపేట మే 25 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల ఏర్పాటులో నియోజకవర్గంలోనే తొలి ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ యడ్లపాడులో అందుబాటులోకి రావడం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వరమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన స్థానిక ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సమక్షంలో వర్చువల్ గా నిర్వహింపబడిన యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కళా వేదికలో జరిగిన ఎం.ఎస్.ఎం.ఈ గ్రోత్ సమ్మిట్-2026లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడినుంచే నేరుగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుకానున్న పలు ఎం.ఎస్.ఎం.ఈ పార్కులకు శంకుస్థాపన చేశారు. సీఎం ప్రసంగం అనంతరం ఎమ్మెల్యే, ఎంపీలు కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**చంద్రబాబు, లోకేశ్ లే మూల స్తంభాలు..**

రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు కీలకంగా వ్యవహరిస్తున్నారని, ఏపీ పారిశ్రామిక ప్రగతికి వారిరువురూ మూలస్తంభాల్లా నిలిచారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్రం వేగవంతమైన. సుస్థిర అభివృద్ధి సాధిస్తుందన్నారు. గత పాలకులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిని పతనావస్థకు చేర్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. నూతన ఆలోచనలు..వేగవంతమైన అనుమతులు.. సరళతర పాలసీలతో పెట్టుబడిదారుల్ని విశేషంగా ఆకర్షించేలా ఏపీ ఇండస్ట్రియల్ పాలసీలను రూపొందించారన్నారు. నియోజకవర్గానికో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్, ఇంటికో పారిశ్రామిక వేత్త లక్ష్యసాధనలో ముఖ్యమంత్రి నేడు తొలి విజయం సాధించారని ప్రత్తిపాటి ప్రశంసించారు.

**ఉపాధి కల్పనలో స్థానిక యువతకే తొలి ప్రాధాన్యత...**

కొత్తగా ఏర్పాటు కానున్న యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్కు ద్వారా లభించే ఉపాధిలో స్థానిక యువతకే తొలిప ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అధికారుల్ని కోరారు. పార్క్ లో ఏర్పాటయ్యే పరిశ్రమల యాజమాన్యాలకు ఈ విషయం స్పష్టంగా తెలియచేయాలన్నారు. 2017లోనే ఈ పార్క్ ఏర్పాటుకు బీజం పడిందన్న ప్రత్తిపాటి. తాను మంత్రిగా ఉన్నప్పుడే భూ కేటాయింపులు పూర్తయ్యాయన్నారు. అటవీశాఖ, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, క్లియరెన్సుల్లో జరిగిన జాప్యంతో పార్క్ ఏర్పాటుకు ఇంత సమయం పట్టిందన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లో స్పేస్, డిఫెన్స్, ఫుడ్, ఆయుర్వేద విభాగాలకు చెందిన యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత ఉపాధికోసం ఎదురు చూడకుండా, తమలాంటి వారికే ఉపాధి కల్పించే ఆలోచన చేయాలని, ఈ తరహా పార్కుల్లో ప్రత్యేక యూనిట్ల ఏర్పాటుపై ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బ్యాంకుల రుణాలతో మంచి పట్టుదల కలిగిన యువత తమ కలలను, లక్ష్యాలను సాకారం చేసుకోవచ్చన్నారు.

**విద్యాభ్యాసం ఒకెత్తు అయితే.. ఉద్యోగాలు పొందడం మరో ఎత్తు : ఎంపీ లావు**

తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించడానికి ఎంత కష్టపడతారో... వారికి సరైన ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం.. నాయకులు అంతే కష్టపడతారని, విద్యాభ్యాసం పూర్తిచేయడం ఒకెత్తు అయితే, ఉద్యోగాలు పొందడం మరో ఎత్తని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని, అది జరగాలంటే పరిశ్రమలు రావాలని, సరైన మౌలిక వసతులు, మంచి అనుకూల వాతావరణం ఉంటేనే ఇండస్ట్రీలు వస్తాయన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లాంటివి నియోజకవర్గానికొకటి చొప్పున ఏర్పాటు కానున్నాయన్నారు. చిలకలూరిపేటలో ప్రధానంగా ఉన్న ఇండస్ట్రీ టెక్స్ టైల్స్ విభాగమని, జిన్నింగ్..స్పిన్నింగ్ విభాగాల ద్వారా దాదాపు రూ.5వేల కోట్ల వ్యాపారం జరుగుతోందన్నారు. దాదాపు 35 వేల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ఈ వ్యాపారం ఒక్కటే సరిపోదనే యడ్లపాడులో గతంలో స్పైసెస్ పార్క్, ఇప్పుడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మంచి విశాలమైన, సౌకర్యవంతమైర రోడ్లు ఉండటం, ఈ పారిశ్రామిక పార్కుల వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

**ప్రతి మండలంలో 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు..**

ఇటీవలే యడ్లపాడు మండలంలో మునగ క్లస్టర్ ఏర్పాటు చేశామని, అదే విధంగా రైతుల ఉత్పత్తులకు అనువైన 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ప్రతి మండలంలో ఏర్పాటు చేయబోతున్నట్లు ఎంపీ చెప్పారు. చిలకలూరిపేట పట్టణంలో కార్పెంటర్ క్లస్టర్ ఒకటి ఏర్పాటు చేయాలని కోరారని, దానిపై కూడా దృష్టి పెట్టినట్లు లావు తెలిపారు. ఈ క్లస్టర్ల నిర్వహణ బాధ్యతల్ని స్వయం సహాయ సంఘాల సభ్యులకే అప్పగిస్తామని స్పష్టంచేశారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఈ పార్కుల్లో తమ యూనిట్లు ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీ అగ్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ప్రమోటర్ డా. ఏ.బి.యస్. శాస్త్రి, ఆర్డీవో బాలకృష్ణ, జిల్లా ఎం.ఎస్.ఎం.ఈ మేనేజర్ సురేష్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, కాకతీయ సేవ సమితి అధ్యక్షులు కుర్రా రత్తయ్య, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ మద్దినేని సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, శిలార్, భాస్కర్, ఎమ్మార్వో , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రిపాకలో డిజిటల్ మహానాడు విజయవంతానికి నాయకుల సమాయత్తం



**కాకినాడ జిల్లా జగ్గంపేట, మే 25 (అఖండ భూమి న్యూస్):** ఇర్రిపాక క్లస్టర్ 8 పరిధిలో జరగనున్న డిజిటల్ మహానాడును విజయవంతం చేసేందుకు నాయకులంతా సమాయత్తమయ్యారు. మహానాడు విజయవంతానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని తీర్మానించారు. రావులమ్మ నగర్ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చిన్న బాబు, కో-ఇంచార్జ్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బస్వా చిన్న బాబు మాట్లాడుతూ టీడీపీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు ఈసారి మహానాడును క్లస్టర్ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా మారుమోగేలా కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని వివరించారు.

**కార్యక్రమ వివరాలు:** ఇర్రిపాక క్లస్టర్ 8 వర్చువల్ మహానాడును ఇర్రిపాక శివ కేశవుల కళ్యాణ మండపంలో మే 27, 28 తేదీల్లో ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. బలభద్రపురం, సగరపేట, గుర్రంపాలెం, గొల్లలగుంట, కాండ్రేగుల, భావారం, నరేంద్ర పట్నం, మామిడాడ, ఇర్రిపాక, మర్రిపాక, రామవరం గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై డిజిటల్ మహానాడును విజయవంతం చేయాలని బస్వా చిన్న బాబు కోరారు. ఈ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అలంకారప్రాయంగా బాలారంలో సెల్ టవర్

సిగ్నల్ వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

నెల రోజులు రీఛార్జ్ చేసుకొని 15 రోజులు కూడా ఉపయోగం లేని సేవలు



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 25 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు సత్వర సేవలు అందాలని సంకల్పంతో బాలారంలో ఏర్పాటు చేసిన సెల్ టవర్ అలంకారప్రాయంగా దర్శనమిస్తుంది. మండలంలో బాలరం, బకులూరు, కిష్టారం, కంటారం తదితర గ్రామాల ప్రజలు సౌకర్యార్థం నిర్మించిన ఎయిర్టెల్ టవర్ సేవలు ప్రజలకు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. 28 రోజులకు రీఛార్జ్ చేసుకున్న కనీసం 14 రోజులు కూడా సెల్ సిగ్నల్ ఉండడం లేదని వినియోగదారులు వాపోతున్నారు ఈ విషయమై సంబంధిత అధికారులకు తెలియజేసిన ఎవరో స్పందించడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో ఫోన్లు మూగ పోవడంతో ఎటువంటి సమాచారం ఇతరులకు చేరవేయడం లో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. రీఛార్జ్ గడువు తీరిన తర్వాత చేయించకపోతే వెంటనే సేవలు నిలిపివేస్తారు కానీ సిగ్నల్ వ్యవస్థలో మాత్రం మార్పులు తీసుకొచ్చేందుకు ఏ ఒక్క అధికారి ముందుకు రావడంలేదని తెలిపారు ఇప్పటికైనా తమ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే సెల్ సిగ్నల్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# వివోఏ లకు 20 వేల కనీస వేతనం కల్పించాలి...!

చండూరు మండల వివోఏల అధ్యక్షులు పర్సనబోయిన యాదగిరి



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 25 (అఖండ భూమి న్యూస్):** వివోఏలకు 20,000 వేల రూపాయలు కనీస వేతనం కల్పించాలని చండూరు మండల వివోఏల సంఘం చండూరు మండల అధ్యక్షులు పర్సనబోయిన యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మోకాళ్ళపై నిలబడి సోమవారం నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు చండూరు మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు చెందిన వివోఏలు గత ఎనిమిది రోజులుగా శాంతియుతంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాల్లో వివోఏలకు పని ఒత్తిడి అధికమవుతున్న నేపథ్యంలో కనీస వేతనం 20,000 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు..అదేవిధంగా వివోఏ లను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,అర్హులైన వివోఏలకు సీసీలుగా పదో తరగతి కల్పించాలని పేర్కొన్నారు..వివోఏ లకు సామాజిక ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు..అదేవిధంగా తమ మొబైల్ ఫోన్లలో డేటా ఏంటి చేయాలంటే ఇబ్బందిగా ఉంటుందని కావున ట్యాబ్ సౌకర్యం కల్పించాలని కోరారు..అలాగే జీవో నెంబర్ 58 ను సవరించాలని, ఇంకా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో చండూరు మండల వివోఏల సంఘం కార్యదర్శి అహల్య, కోశాధికారి లలిత, వివోఏలు శశికళ, రాణి, కవిత, లింగయ్య, సులోచన, నాగమణి, విజయలక్ష్మి, నిర్మల,అరుణ, యాదమ్మ, కరుణ, కల్పన, అమృత, అరుణ, రేణుక, వెంకటమ్మ, అనిత,తదితరులు పాల్గొన్నారు...

# దేశవ్యాప్తంగా మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు




10 రోజుల్లో నాలుగుసార్లు పెరిగిన ఇంధనం ధరలు
లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 పెంపు
తక్షణం అమల్లోకి వచ్చిన పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు
పెరిగిన ధరలు ఇవాళ ఉదయం 6 గంటల నుంచే అమలు
పలు ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి; 25 (అఖండ భూమి న్యూస్);
హైదరాబాద్: లీటర్ పెట్రోల్ రూ.115.62, లీటర్ డీజిల్ రూ.103.76.
విజయవాడ: లీటర్ పెట్రోల్ రూ.118.28, లీటర్ డీజిల్ రూ.105.91.
విశాఖ: లీటర్ పెట్రోల్ రూ.116.39, లీటర్ డీజిల్ రూ.104.11.
వరంగల్: లీటర్ పెట్రోల్ రూ.115.45, లీటర్ డీజిల్ రూ.103.58.
ఢిల్లీ: లీటర్ పెట్రోల్ రూ.102.12, లీటర్ డీజిల్ రూ.95.20.
కోల్‌కతా: లీటర్ పెట్రోల్ రూ.113.51, లీటర్ డీజిల్ రూ.99.82.
చెన్నై: లీటర్ పెట్రోల్ రూ.107.77, లీటర్ డీజిల్ రూ.99.55.
ముంబై: లీటర్ పెట్రోల్ రూ.111.21, లీటర్ డీజిల్ రూ.97.83 పెరిగాయి

# ప్రజావాణిలో 138 దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 25 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 138 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన అర్జీలలో భూ సమస్యలు, పింఛన్లు, ఉపాధి, ధాన్యం కొనుగోళ్లు, కుటుంబ సమస్యలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన వినతులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్ , ఎన్.వి గిరి, బాన్సువాడ, ఎల్లారెడ్డి ఆర్డీవోలు, జడ్పీ సీఈవో చందర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి. ఎస్ఐ మల్లికార్జున.



**తుగ్గలి, మే 25 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ సందర్భంగా జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం, హిందూ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించినట్లు జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారం, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మత సామరస్యాన్ని కాపాడుతూ ఎటువంటి వివాదాలకు తావు ఇవ్వకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, సందేశాలను నమ్మవద్దని, అలాంటి వాటిని షేర్ చేయకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముస్లిం మత పెద్దలు, హిందూ మత పెద్దలు మాట్లాడుతూ జొన్నగిరి ప్రాంతంలో ఎప్పటిలాగే మత సామరస్య వాతావరణంలో బక్రీద్ పండుగను నిర్వహిస్తామని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్ఐ మల్లికార్జున వెల్లడించారు. సమావేశంలో వివిధ గ్రామాల మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజపూడిలో డిజిటల్ టిడిపిమహానాడు పసుపు జెండా రెపరెపలు తో విజయవంతం చేయాలి.. క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు




**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 25 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక పసుపు పండుగ మహానాడు 2026ను ఈసారి డిజిటల్ రూపంలో మల్లిసాల క్లస్టర్ కేంద్రంగా రాజపూడిలో ఘనంగా నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది.

**అరుదైన అవకాశం, అద్భుతమైన వేదిక:** మే 27, 28 తేదీల్లో రాజపూడిలోని చెల్లా నాగేశ్వరరావు కళ్యాణ మండపంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై మహానాడు ప్రత్యక్ష ప్రసారం. ఇంధనం పొదుపు దేశానికి మేలు అనే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నినాదానికి మద్దతుగా వర్చువల్‌గా జరిగే ఈ మహానాడు చరిత్ర సృష్టించనుంది.

**నాయకుల పిలుపు:** క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు మాట్లాడుతూ, "తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి. మల్లిసాల, వెంగయ్యమ్మపురం, రాజపూడి, కృష్ణాపురం, గోవిందపురం, మన్యంవారిపాలెం, సీతారామపురం, జె.కొత్తూరు గ్రామాల నుంచి పసుపు దండు కదలిరావాలి" అని పిలుపునిచ్చారు.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అగ్రనేతలు:** సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ డిజిటల్ మహానాడును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇది కేవలం కార్యక్రమం కాదు: ఉద్యమం.. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు ఇది టెక్నాలజీతో టీడీపీ వేస్తున్న కొత్త అడుగు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా జరిగే ఈ మహానాడును ప్రతి తెలుగుదేశం అభిమాని, కార్యకర్త పండుగలా జరుపుకోవాలని కాకినాడ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు, కోరారు. రండి, కదలిరండి. రాజపూడి వేదికగా పసుపు సైన్యం సత్తా చాటుదాం. అంటూ క్లస్టర్ పరిధిలోని గ్రామాలనుంచి డిజిటల్ మహానాడుకు తరలిరావాలని రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లె బ్బు, క్లస్టర్ కు ఇన్చార్జి కొల్లి రామకృష్ణ, యూనిట్ ఇన్చార్జి కే .శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో మల్లిశాల క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

## ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి



**దేవనకొండ, మే 25 (అఖండ భూమి న్యూస్):** ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి ఆధ్వర్యంలో ఈరోజు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి మొత్తం 18 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆమె స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి గారు మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆరోగ్య అత్యవసర సమయాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసా అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా, అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమని ఆమె స్పష్టం చేశారు.దేవనకొండ మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు వారి చికిత్స ఖర్చుల నిమిత్తం భారీ ఆర్థిక సహాయం అందింది:

గువ్వల నరేష్ నాయుడు: 89,384/-
తోలు తేజశ్రీ: 58,423/-
గజ్జెల శిరీష: 41,729/-
బి. నాగయ్య: 40,918/-
తలారి శంకరమ్మ: 35,584/-

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగుడు, మరియు సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో జ్యోతి గారు నిరంతరం శ్రమిస్తున్నారని, ముఖ్యంగా వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడే వారికి మంజూరయ్యేలా కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, రామదాస్ గౌడ్, బండిగింజల రంగన్న, ఆకుల వీరేష్, కప్పట్రాళ్ల మల్లికార్జున, వెంకటస్వామి గౌడ్, రాజుగోపాల్ గౌడ్, గుడిమిరాళ్ల కౌలుట్ల, శేషి రెడ్డి, బండపల్లి శ్రీనివాసులు, గద్దెరాళ్ల సూరన్న మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సహాయం పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి మరియు శ్రీమతి వైకుంఠం జ్యోతి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చోద్యం నుండి చింతలపూడి వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

## మల్లవరం జంక్షన్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

## రోడ్డు మరమ్మత్తులు పూర్తయ్యేంతవరకు ఆందోళన చేపడుతాం.

## అల్లూరి జిల్లా సిపిఐ కార్యదర్శి" పొట్టిక సత్యనారాయణ "




**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 25 (అఖండ భూమి న్యూస్):** రెండు దశాబ్దాలుగా మరమ్మతులకు నోచుకోని చోద్యం, చింతలపూడి, ఆడాకుల, చంమ చింత, కొంగసింగి, కొమ్మిక, బాలారం,బకులూరు రహదారులను వెంటనే మరమ్మతులు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో బాలవరం సమీపంలో గల మల్లవరం జంక్షన్ వద్ద పై రహదారులు మరమ్మతులు చేపట్టాలని వందలాదిమంది గ్రామస్తులతో రెండు గంటలపాటు వాహనాలు నిలుపుదల చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేవుడు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఆధ్వర్యంలో ఈ రహదారులు చోద్యం వంతెన నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. అయితే అప్పటినుండి ఈ రహదారులును మరమ్మతులు చేపట్టాలని ఆలోచన ప్రభుత్వానికి పాలకులకు పట్టడం లేదన్నారు. దీంతో ఈ రహదారులపై వర్షాకాలంలో ఎటువంటి వాహనాలు రాకపోకలు సాగించాలన్న అనేక అవస్థలు ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆరు పంచాయతీల ప్రజలు ఎటువంటి అత్యవసర వైద్య సేవలను పొందేందుకైనా 32 కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సీపట్నం ఆసుపత్రికి వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి గెలిచిన ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి భాగ్యలక్ష్మి, విశ్వేశ్వర రాజు ఈ రోడ్డు నమరమ్మతులు చేపట్టేందుకు అనేక వాగ్దానాలు గుప్పించారు తప్ప ఆచరణలోకి మాత్రం తీసుకురాలేదని విరుచుకుపడ్డారు. ఎన్నాళ్లు ఎన్నేళ్లు ఈ రహదారులు కష్టాలు భరించాలని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి రహదారులను మరమ్మతు చేపట్టాలన్నారు. అనంతరం మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు మాట్లాడుతూ ఈ రహదారిపై వందలాది మంది విద్యార్థులు, ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని వర్షాకాలంలో వాహనాలు తిరక్క చదువుల కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ ప్రాంతంలో పనిచేసే ఉపాధ్యాయులు కూడా నిర్ణీత సమయానికి పాఠశాలలకు రాలేకపోతున్నారని అన్నారు. ఈ రహదారులన్నిటిని ప్రభుత్వం పాలకులు గుర్తించి మరమ్మతులు చేపట్టాలని , లేకుంటే దశలవారీగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ధన్యం రాజు కనకరాజు, కార్మిక సంఘం అధ్యక్షుడు వియ్యపు నానాజీ, మాజీ సర్పంచులు కుడుముల రాజు, గుమ్మ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

## సాంకేతిక ఆధారాలతో కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులు

## అక్రమ సంబంధం నేపథ్యంగా హత్య

## సీఐ ఎం నాగ దుర్గారావు వెల్లడి



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ,మే 25 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.వార్ఫ్ రోడ్‌లో టిబి ఆస్పత్రి ఎదురుగా ఈ నెల 20న జరిగిన హత్య ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సిఐ ఎం నాగ దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ బస్టాండ్ ప్రాంతానికి చెందిన కర్రి చందు(39) అనే వ్యక్తి జువెనైల్ తల్లితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానంతో జువెనైల్ మరో ఇద్దరి సహాయంతో దాడికి పాల్పడ్డాడు.రాయితో కొట్టి చంపినట్లు విచారణలో తేలింది.ఈ కేసులో జువెనైల్‌తో పాటు ప్రేజర్‌పేటకు చెందిన బర్నికల లక్ష్మణరావు అలియాస్ లక్ష్మణ్ అలియాస్ (కడపోడు)(24), వెంకటేశ్వర కాలనీకి చెందిన పంతాడి లక్ష్మణ్(24)లను పోలీసులు అరెస్ట్ చేశారు.అనంతరం నిందితులను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి,సాంకేతిక ఆధారాలు,డాగ్ స్క్వాడ్,క్లూస్ టీం సహాయంతో కేసును ఛేదించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును త్వరగా ఛేదించిన వన్‌టౌన్ సిఐ ఎం నాగ దుర్గారావు మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఎదుట పీఎం రహత్ స్కీమ్‌పై అవగాహన సదస్సు

## సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మీకాంతం



**ప్రత్తిపాడు, మే 25 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం సాయంత్రం పీఎం రహత్ స్కీమ్‌పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సీఐ బిఎస్ అప్పారావు, ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం పాల్గొని స్కీమ్ ప్రయోజనాలపై వివరించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 56 ప్రైవేట్,ప్రభుత్వ ఆసుపత్రుల్లో గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందుతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రతి సెంటర్ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.అలాగే పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కూడా ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రోడ్డు ప్రయాణాల్లో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అధికారులు సూచించారు.

# కామ్రేడ్ "రామరాజ్యం" స్థూపం వద్ద బోరు నిర్మించండి

## ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నేతల బృందం



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 25 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సేవకై అంకితమై పులుసు చేసిన మహోజ్వాల వ్యక్తి కామ్రేడ్ స్వర్గీయ మాజీ ఎంపీపీ బడుగు రామరాజ్యం స్తూపం వద్ద మంచినీటి బోరు ఏర్పాటు చేయాలని అల్లూరు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ బృందం స్థానిక ఎంపీడీవో జెడివి ప్రసాద్ ను కలిసి మంచినీటి బోరు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ మంచినీటి పోరి నిర్మాణానికి మండల ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. రామరాజ్యం కమ్యూనిస్టు పార్టీ నుండి వైస్ ఎంపీపీ గా ఎంపీపీగా పని చేశారని అలాగే ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సిపిఐ పార్టీ జాయింట్ కార్యదర్శిగా సేవలు అందిస్తూ ప్రజా అనేక సమస్యలు పరిష్కరించడంలో ముందుండేవారిని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన 10వ వర్ధంతి కార్యక్రమం అనంతరం ఆయన స్తూపం వద్ద మంచినీటి బోరు నిర్మాణానికై అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, సిపిఐ నేత మాదల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఖరీఫ్ సాగుకు రైతులు సమాయత్తం కావాలి

## ఎల్ నినో ప్రభావంపై అప్రమత్తం కావాలి

## రైతులకు ఏవో నాగం సుధామాధురి సూచన



**కిర్లంపూడి, మే 25 (అఖండ భూమి న్యూస్):** రైతులు ఖరీఫ్ సాగుకు సమాయత్తం కావాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి పిలుపునిచ్చారు.సోమవారం కిర్లంపూడి మండలం సింహాద్రిపురం,జగపతినగరం గ్రామాలలో ఖరీఫ్ సాగు సమాయత్తంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఓ నాగం సుధామాధురి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కాలువల ద్వారా నీరు విడుదలైన వెంటనే రైతులు దమ్ములు చేపట్టి త్వరితగతిన ఆకుమడులు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ఈ సీజన్‌లో వెదజల్లే పద్ధతిని అవలంబించకపోవడం మంచిదని పేర్కొన్నారు.స్వర్ణ,సంపద స్వర్ణ వంటి మధ్యకాలిక రకాలను మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించారు.కాకినాడ జిల్లా నేషనల్ ఫర్టిలైజర్స్ ఫ్రేమ్‌వర్క్ కింద పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో ఈసారి రైతులకు అవసరమైన ఎరువులన్నీ యాప్ ద్వారా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఎరువులపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ప్రతి రైతు విధిగా ఫార్మర్ ఐడీ చేయించుకోవాలని,ఫార్మర్ ఐడీ ఉంటేనే వ్యవసాయ శాఖ ద్వారా అందించే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సునీత, మంజూష,రమ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# కరెంటు వివాదానికి ముగింపు,ఏఈ - డీసీ చైర్మన్ మధ్య సయోధ్య

## నాయకుల సమక్షంలో రాజీ.



**ఆలమూరు, మే 25 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలంలో ఇటీవల చోటుచేసుకున్న విద్యుత్ శాఖ ఏఈ డి.ఎం.కెడి.ప్రసాద్,డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి మధ్య వివాదానికి తెరపడింది. మండలంలోని చొప్పెల్ల గ్రామంలో తరచూ జరుగుతున్న కరెంటు కోతలపై వివరణ తెలుసుకునేందుకు డీసీ చైర్మన్ గోపాలస్వామి విద్యుత్ శాఖ ఏఈకి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన మాటామాటా తీవ్ర స్థాయికి చేరి, పరస్పరం వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారడంతో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, విద్యుత్ శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది సమక్షంలో ఇరువురి మధ్య చర్చలు నిర్వహించారు. అనంతరం అపార్థాలను పక్కనపెట్టి సమస్యను సర్దుబాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా మెర్ల గోపాలస్వామి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తరచూ ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాల బాధతోనే ఆవేశంగా మాట్లాడినట్లు తెలిపారు. ఏఈపై తనకు ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేదా ద్వేషం లేదని స్పష్టం చేశారు.భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

# విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ లో నేరుగా దివ్యాంగుల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

## దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కు 62 అర్జీలు..

## -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మే 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం నిమిత్తం శనివారం కాకినాడ కలెక్టరేట్ పీజీఆర్ఎస్ ప్రజావాణి హాలులో ప్రత్యేక గ్రీవెన్స్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్.. జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి శ్రీనివాసులతో కలిసి హాజరై దివ్యాంగుల నుంచి అర్జీలు, వినుతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్లు, గృహం, సహాయ పరికరాలు మంజూరు, విద్య, ఉపాధి, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాలు, శాఖాపరమైన విషయాలకు సంబంధించి మొత్తం 62 అర్జీలు అందాయి. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు

అఖండ భూమి
మంగళవారం 26-05-2026

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు







**శ్రీశైలం మే 25 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

## యువతికి న్యాయం చేసేంతవరకు పో రాటం ఆగదు,జై భీమ్ యువత ఫౌండే షన్ వ్యవస్థాపక అధ్యక్షులు సోమన్న



**పత్తికొండ మే 25 (అఖండ భూమి న్యూస్):** యువతకి న్యాయం చేసేంతవరకు పోరాటం ఆగదని జై భీమ్ యువత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆ వుల సోమన్న ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కువినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పత్తికొండ ఎంపీడీవో ఆఫీస్ లో పనిచేస్తున్నటువంటి అటెండర్ పసిఫిక్ ను వెంటనే సస్పెండ్ చేయాలి బాలికపై లైంగిక వేధింపులకు గురైచేసిన ఎంపీ డీవో ఆఫీస్ లో పనిచేస్తున్నటువంటి అ టెండర్ పసిఫిక్ ను వెంటనే సస్పెండ్ చేయాలి అన్ని రకాలుగా విచారించిన తర్వాత ఆయన పైన కేసు నమోదు చే సి రిమాండ్ కూడా పోయినప్పటికీ ఇం తవరకు కూడా ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా ఆయనను సస్పెండ్ చేయలేదు.దీనిని జై భీమ్ ఖండిస్తుంది ఆయనపై కేసు న మోదైనటువంటి కేసు నంబర్ 55/20 26 పత్తికొండ పోలీస్టేషన్లో కేసు నమో దయింది నమోదయి ఇప్పటికి దాదా పుగా15 రోజులు కావస్తున్న ఆయన పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఆయ నను వెంటనే చర్య తీసుకుని సస్పెండ్ చేయాలని జై భీమ్ ఆధ్వర్యంలో అధికా రులను,ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారు. లేని పక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చు డతామని ప్రభుత్వ అధికారులను డి మాండ్ చేసారు ఈ కార్యక్రమంలో జై భీమ్ నాయకులు గోవిందు.రమణ చి న్న గోవిందు.తదితరులు పాల్గొన్నారు

## కొయ్యూరులో 27 28 తేదీల్లో మహానాడు

మండల టిడిపి ప్రధాన కార్యదర్శి "తోట దొరబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 25 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 27 28 తేదీల్లో కొయ్యూరులో మహానాడు నిర్వహించడం జరుగుతుందని టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తోట దొరబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి గడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ఈ మహానాడు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మహానుడు విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వివిధ నామినేటెడ్ పదవుల ఆలంకరిస్తున్న నాయకులు సర్పంచులు మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## అత్యుత్తమ విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యం

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వి జగన్మోహన్

ఎంఈవోలు జోసెఫ్,చిన్నారావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్




**కిర్లంపూడి, మే 25 (అఖండ భూమి న్యూస్):** అత్యుత్తమ విద్యా బోధన ప్రతిభ గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వి జగన్మోహన్ అన్నారు.కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఎంఈఓలు టి జోసెఫ్,మక్కా చిన్నారావుల ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఏఎంఓ వి జగన్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ డ్రైవ్లో ఆయన సమక్షంలో ఆరు మంది విద్యార్థులను వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా ఏఎమ్ఓ మాట్లాడుతూ అర్హత గల పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.ప్రభుత్వం అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం,సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లతోపాటు,ప్రతిభగల ఉపాధ్యాయులు అందించే అత్యుత్తమ విద్యా బోధనతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు టి.జోసెఫ్,మక్కా చిన్నారావు,వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు,పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## గండేపల్లిలో పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ మండల అధ్యక్షులుపోతుల మోహనరావు




**కాకినాడ, గండేపల్లి మే 25 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు ఆదివారం గండేపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎలుగంటి నాగేశ్వరరావు తల్లి వారి కుటుంబ సభ్యులను, అల్లాడి వెంకన్న తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని, అలాగే తెలుగుదేశం పార్టీ వీరాభిమాని నాళం దేవుడు మరణించడంతో ఆ కుటుంబాన్ని పోతుల మోహనరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, ముంగర సూర్యారావు, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, వీరమల్ల సూరిబాబు, గరిగిపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో దివంగత బొదిరెడ్డి సూర్యారావు వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

బొదిరెడ్డి గోపి యువసేన ఆధ్వర్యంలో కార్యక్రమాలు

ముఖ్య అతిథులగా జ్యోతుల పెదబాబు,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి




**ఏలేశ్వరం, మే 25 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం పట్టణంలో దివంగత బొదిరెడ్డి సూర్యారావు 13వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు,యువ నాయకుడు బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.గోపి యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు బాలింతలు,రోగులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా బొదిరెడ్డి గోపి మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ బొదిరెడ్డి సూర్యారావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే మృతదేహాల భద్రపాటుకు ఉపయోగపడే సుమారు రూ.50 వేల విలువైన ఫ్రీజర్ను ఏలేశ్వరం స్మశాన వాటికకు అందించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దనేకుల భద్రం,వాగు రాజేష్, అనంతారపు రాజు,ఎండగుడి నాగబాబు,మామిడి లలిత,పతివాడ అఖిలేష్,కిలారి రామచంద్రరావు,జిత్తుక శ్రీను, శంఖాని బాబ్జి,రాతిక్రింది సతీష్,గొల్లపూడి త్రిమూర్తులు,కరోతు గాంధీ,బుర్ల అప్పలరాజు,సుంకర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాల త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఉపాధి శ్రామికులకు మజ్జిగ పంపిణీ

ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు




**ప్రత్తిపాడు, మే 25 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి సీనియర్ నాయకులు అడ్డాల త్రిమూర్తులు సొంత నిధులతో ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మండుటెండల్లో కష్టపడి పనిచేస్తున్న శ్రామికులకు చల్లని మజ్జిగ అందించి వారి పట్ల అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా అడ్డాల త్రిమూర్తులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,తన భర్త దివంగత నేత వరుపుల రాజా ఆశయాలను కొనసాగిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు.ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.దివంగత నేత రాజన్న చేపట్టిన సేవా కార్యక్రమాల స్ఫూర్తితో వేసవి తాపం తగ్గేవరకు ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తానని అడ్డాల త్రిమూర్తులు తెలిపారు.

## మాచవరంలో వర్ష బీభత్సం. ఎండల నుండి ప్రజలకు ఉపశమనం



**మాచవరం మే 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో సోమవారం వర్షం బీభత్సం సృష్టించింది. ముందుగా ఈదురు గాలులతో మొదలైన వర్షం గంటల పాటు కొరియంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. గత వారం రోజులుగా ఎండ వేడిమికి ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలకు ఒకసారిగా వాతావరణంలో మార్పులు వచ్చి చల్లటి గాలులు వర్షం పడటంతో అంతా కూల్ కూల్ గా మారిపోయింది. మరొకక్క ఈరోజునుండి రోహిణి కార్తీ ప్రారంభం అవుతుందని తెలియడంతో ప్రజలు గతంలో కంటే ఇంకా ఎక్కువ ఎండలు కాస్తాయని భయభ్రాంతులకు గురి అయ్యే సమయంలో ఒక్కసారిగా వర్షం పడటంతో అందరూ ఉపశమనం పొందారు. ఈదురు గాలులకు పలుచోట్ల చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని అధికారులు ప్రస్తుతం మరమ్మతులు చేయబడుతున్నారు. గతంలో కూడా రోహిణి కార్తి ఉండే ఎండలు కాయటం ఆగిపోయి వర్షాలు పడ్డాయి అలాగే కొనసాగితే ప్రజలు ఎండవేయడం నుండి ఊపిరి పీల్చుకోవడం జరుగుతుంది

## మాచవరంలో వాటర్ పైప్ లైన్లు

మరమ్మత్తులు మంచినీటి సరఫరా. పిడిఓ కోటేశ్వరరావు




**మాచవరం మే 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం లోని పంచాయతీ వారు ప్రతిరోజు సరఫరా చేసే నీటిలో మురికిగా నీళ్లు ఎర్రగా వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపించడంతో వెంటనే పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు స్పందించి వాటర్ పైపులైన్లకు మరమ్మత్తు నిర్వహించారు. ఇనుము పైపులు కావడంతో శిలుము పేరుకుపోయి ఇలా జరిగిందని వెంటనే సంబంధిత అధికారులతో పైపులైను శుభ్రం చేయించి ప్రజలకు మంచినీటిని అందించామన్నారు దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో కంటే ఈ ప్రభుత్వంలో కంప్లైంట్ ఇవ్వగానే పంచాయతీ అధికారులు వెంటనే స్పందిస్తూ మరమ్మత్తులు చేసి ప్రజలకు సకాలంలో ఈ వేసవిలో నీటిని అందించడంపై ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## హెల్మెట్ లేకుంటే జరిమానా కాదు-హెల్మెట్‌నే అందించిన ట్రాఫిక్ పోలీసులు

--కల్పనా సెంటర్ వద్ద వినూత్న అవగాహన కార్యక్రమం

--రోడ్డు భద్రతపై వాహనదారులకు ట్రాఫిక్ పోలీసుల సూచనలు





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మే 25 (అఖండ భూమి న్యూస్):** హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి జరిమానాలు విధించడం కాకుండా,కొత్త హెల్మెట్లు కొనిపించి వారి తలపై ధరింపజేస్తూ ట్రాఫిక్ 1 సీఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వినూత్నంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు మంగళవారం కాకినాడ నగరంలోని కల్పనా సెంటర్ వద్ద ట్రాఫిక్-1 పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు."హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే అది మీ ప్రాణాలను కాపాడుతుంది" అనే నినాదంతో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి రూ.1,000 జరిమానా విధించాల్సి ఉన్నప్పటికీ,వారికి కొత్త హెల్మెట్లు కొనిపించి ధరింపజేస్తూ ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ 1 సిఐ ఎన్ రమేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,మైనర్లతో వాహనాలు నడిపించడం, బైక్ స్టంట్లు చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు.అలాగే రెడ్ సిగ్నల్ పడినప్పుడు స్టాప్ లైన్ వెనుక వాహనాలు నిలపాలని సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా ఈ-చలానాలు జారీ అవుతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతలు పడిన రోడ్డుకి మరమ్మత్తులు చేపట్టిన ఎస్సై. వై. తారకేశ్వరరావు




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల కొత్త నాయుడుపాలెం సమీపంలో గల ఏలేరు కాలువ పై ఉన్న వంతెనకు సమీపంలో రహదారికి ఇరువైపులా ఎంతో కాలం నుండి దెబ్బ తినడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది అన్న నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త లో చర్యగా రహదారికి ఇరువైపులా ఇసుక మరియు గ్రావెల్ మిశ్రమంతో తాత్కాలికంగా లెవెలింగ్ పనులు సోమవారం నాతవరం ఎస్ఐ వై తారకేశ్వరరావు పోలీస్ సిబ్బంది మరియు మైత్రి యువకులు సహకారంతో పనులు చేయడం జరిగింది . అంతేకాకుండా సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని వారికి రిక్వెస్ట్ లెటర్ పంపి త్వరలోనే పూర్తిస్థాయిలో రహదారి మరమత్తులను చేపట్టి ప్రయాణికులకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు

## పొట్లపల్లి కమల మనోహర్‌రావుపై డాక్యుమెంటరీ



పొట్లపల్లి కమల మనోహర్‌రావు డిసెంబర్ 20, 1919న జన్మించారు. స్వగ్రామం అశ్వరావుపల్లి (రఘునాథపల్లి మండలం, జనగాం జిల్లా). ఆయన నిజాం ప్రభుత్వంలోని సామాజిక సంక్షేమశాఖలో పనిచేశారు. ఆదివాసీ సమూహాల అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటుకు కృషిచేసి సాధించారు. 1966లో గిరిజన సంక్షేమశాఖ స్థాపించినపుడు ఆయన దాని మొదటి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి 1975లో పదవీ విరమణ వరకు ఆదివాసీల జీవన విధానం మెరుగుపరచడం కోసం ఎంతో కృషి చేశారు. 'సింగిల్ విండో' పరిపాలనా సూత్రాన్ని ప్రవేశపెట్టిన శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. ఆదిలాబాద్ గోండు ఆదివాసీలపై అధ్యయనం చేసిన ప్రొఫెసర్ హైమండార్ఫ్ కమల మనోహర్‌రావు సేవలను గుర్తించి, అభినందిస్తూ కొన్ని లేఖలు కూడా రాశారు. గోండులకు భూమి హక్కు, పట్టాలూ లభించడంలో కమల మనోహర్ రావు కృషి కూడా ఉంది. ఆయనపై ఒక డాక్యుమెంటరీ అధ్యయనం చేస్తున్నాం. ప్రభుత్వ అధికారిగా గిరిజన సంక్షేమానికి ఆయన చేసిన కృషికి సంబంధించిన వివరాలన్నీ సేకరించదలచుకున్నాము. ఆయనకు సంబంధించిన సమాచారం, ఆర్టికల్స్, పుస్తకాలు ఉంటే మాకు తెలియచేయాలని కోరుతున్నాం. ఆయనతో పరిచయం ఉన్నవారు ఆ జ్ఞాపకాలను పంచుకోదలిస్తే, మేమే వచ్చి ఆ వివరాలు రికార్డు చేసుకుంటాము.

## ఉదయాన్నే ఇవి తింటున్నారా.. జాగ్రత్త..



ఉదయాన్నే అల్పాహారం తినడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అల్పాహారంతో మీ రోజును ప్రారంభించాలి. సరైన పోషకాలు లేని అల్పాహారం తీసుకుంటే రోజంతా అలసటగా ఉంటుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, అల్పాహారంను సమతుల్యంగా ఎంచుకోవాలి. అలా కాకుండా ఉదయాన్నే వీటిని తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పాలతో తృణధాన్యాలు**

చాలా మంది పాలలో తృణధాన్యాలు వేసుకోని తింటుంటారు. వీటిని ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. కానీ ఇలా తినడం మంచిది కాదు. ఎందుకంటే తృణధాన్యాలలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచేస్తుంది. దీని వల్ల త్వరగా ఆకలేస్తుంది, అంతే కాదు దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

**బ్రెడ్‌జి**

చాలామంది బ్రెడ్ మంచిదని అల్పాహారంగా దీనిని తీసుకుంటుంటారు. కానీ, ఇది జీర్ణ సమస్యలను తెస్తుంది. బ్రెడ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తేలా చేస్తుంది. పైగా దీన్ని తిన్న తర్వాత త్వరగా ఆకలేస్తుంది.


**బాగెల్స్‌జి**

బాగెల్స్ కూడా ప్రాసెస్ చేసిన పిండితో తయారవుతాయి. వీటిలో ఫైబర్ లేకపోవడంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. అల్పాహారంగా తింటే రక్తంలో చక్కెర మితిమీరినంతగా పెరగొచ్చు. దాంతో పాటు రోజంతా మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.

**ఫ్రూట్ జ్యూస్**

చాలా మంది అల్పాహారంగా ఫ్రూట్ జ్యూసులు తీసుకుంటారు. అయితే, చాలా పండ్ల రసాల్లో చక్కెర శాతం అధికంగా ఉంటుంది. పైగా, పండ్లను రసం చేసేటప్పుడు వాటిలో ఉండే ఫైబర్ పోతుంది. ఫైబర్ లేకపోతే, జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో చక్కెర పెరుగుతుంది. దీని బదులు తాజా పండ్లు తినడం మంచిది. ఆరోగ్యంగా అనిపించే ప్రతి అల్పాహారం నిజంగా మంచిదే అని అనుకోవద్దు. పోషకాలు సమతుల్యంగా ఉండేలా, జీర్ణశక్తికి అనుకూలంగా ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకోవాలి. ఉదయం మీరు ఏమి తింటే అది మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి తినండి.

## వయసు పెరిగినా కంటి చూపు తగ్గకుండా ఉండాలా.. ఈ చిట్కాలు పాటించండి



వయసు పెరిగే కొద్దీ మన కంటి చూపు మందగిస్తుంటుంది. ముఖ్యంగా సమీప వస్తువులు స్పష్టంగా కనపడకపోవడం, కంటి శుక్లం , రెటీనా మధ్య భాగం దెబ్బతినడం వంటివి సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు. ఇంకా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు కూడా కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు పాటిస్తే వృద్ధాప్యం వచ్చినా కంటి చూపును కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పోషకాల ఆహారం**

విటమిన్ , ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, అలాగే పోషకాలు ఉన్న ఆహారాలు కంటికి చాలా ఉపయోగపడతాయి. ఈ పోషకాలు ఆక్సిడేషన్ (శరీరంలో హాని కలిగించే ప్రాసెస్)ను తగ్గించి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే ఆకుకూరలు, చేపలు, క్యారెట్, గింజలు ఎక్కువగా తినడం మంచిది.

## మాచవరం లోఈదురు గాలులు విరిగిపడ్డ చెట్లు . ట్రాఫిక్ అంతరాయం

### తెగిపడ్డ విద్యుత్ వైర్లు విద్యుత్ అంతరాయం





**మాచవరం మే 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో సోమవారం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. గంటపాటు ఆగకుండా ఈదురు గాలులు రావడంతో మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో చెట్లు పడిపోయాయి అలాగే వేమవరం రహదారులు కూడా చెట్లు పడిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. గంటలపాటు రోడ్డుకి అడ్డంగా ఢిల్లీ చెట్లు ఉండటంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది అధికారులు వెంటనే స్పందించకపోవడంతో రాత్రి వరకు మాచవరం నుండి వేరే.గ్రామాల వెళ్లేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈదురు గాలుల సమయంలో పలు గ్రామాల్లో విద్యుత్ వైర్లు కూడా తెగిపడ్డాయని సమాచారం సాయంత్రం నాలుగు గంటల నుండి అంధకారంలోనే ఉంది. విద్యుత్ అధికారులు కూడా వెంటనే స్పందిస్తూ మరమ్మత్తులు చేపడుతున్నారు

## నల్లటి దుస్తులు ఉతికిన వెంటనే రంగు మారితే ఏం చేయాలి? అద్భుతమైన ట్రిక్స్!



ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి.. నలుపు చాలా మందికి ఇష్టమైన రంగు. చాలా మందికి ఖచ్చితంగా ఈ రంగు చొక్కా లేదా దుస్తులు ఉంటాయి. ఈ రంగు బోల్డ్, అందంగా కనిపిస్తుంటుంది. కానీ దానిని ఉతకడం విషయానికి వస్తే, కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకంటే రంగు మారుతుందేమోనన్న భయం ఉంటుంది. అయితే ఉతికిన తర్వాత కూడా అది మురికిగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దానిని సరిగ్గా ఎలా శుభ్రం చేయాలో తెలుసుకోండి.

**నల్లటి దుస్తులను విడిగా ఉతకండి:**

చాలా మంది తెల్లటి దుస్తులను ఇతర దుస్తులతో కాకుండా విడిగా ఉతుకుతారు. కానీ నల్లటి దుస్తులను రంగు దుస్తులతో ఉతుతారు. దీనివల్ల నల్లటి దుస్తులపై పేరుకుపోయిన మురికి ప్రత్యేకంగా కనిపిస్తుంది. తెల్లటి దుస్తుల మాదిరిగానే నల్లటి దుస్తులను కూడా విడిగా ఉతకండి. ఇది వాటి రంగును అలాగే ఉంచుతుంది. ఇతర బట్టల నుండి వచ్చే మురికి కూడా వాటికి అంటుకోదు.

**చల్లటి నీటిలో ఉతకాలి:**

వేడి నీటిలో బట్టలు ఉతకడం వల్ల మురికి త్వరగా తొలగిపోతుందని అంటారు కానీ నల్లటి బట్టలు ఉతకేటప్పుడు ఈ తప్పు చేయకండి. వేడి నీటిలో నలుపు రంగు త్వరగా మసకబారుతుంది. అందువల్ల ఈ రంగు దుస్తులను ఎల్లప్పుడూ చల్లటి నీటిలో ఉతకాలి. మీరు వాటిని వాషింగ్ మెషీన్‌లో ఉతికినా లేదా చేతితో ఉతికినా. ఇది ముందు వైపు రంగును ఎక్కువసేపు చెక్కుచెదరకుండా ఉంచుతుంది.

**అల్యూమినియం ఫాయిల్ వాడండి:**

వాషింగ్ మెషీన్‌లో ఎల్లప్పుడూ తేలికపాటి డిటర్జెంట్ ఉంచండి. మెషీన్‌లోని డిటర్జెంట్ బాక్స్‌లో ఉంచడం మర్చిపోవద్దు ఎందుకంటే సబ్బు అందులో పేరుకుపోయి బట్టలకు అంటుకుంటుంది. నల్ల రంగు దుస్తులను మెషీన్‌లో మాత్రమే ఉంచండి. దీని తర్వాత అల్యూమినియం ఫాయిల్ బాల్‌ను తయారు చేసి మెషీన్‌లో ఉంచండి. ఇది బట్టలపై స్టాటిక్ విద్యుత్‌ను విడుదల చేస్తుంది. దీని కారణంగా ధూళి లేదా దారపు ఫైబర్‌లు బట్టలకు అంటుకోకుండా ఉంటుంది

**వెనిగర్ కలిపి కడగాలి:**

నల్లటి బట్టలు ఉతకేటప్పుడు 1 చెంచా తెల్లటి వెనిగర్‌ను డిటర్జెంట్‌తో పాటు వాషింగ్ మెషీన్‌లో కలపండి. మీరు చేతితో బట్టలు ఉతుకుతున్నప్పటికీ, నీటలో వెనిగర్ కలపండి. ఈ నీటిలో బట్టలను కొంతసేపు నానబెట్టండి. ఇది నల్లటి రంగును లాక్ చేస్తుంది. అంటే ఉతికిన తర్వాత కూడా బట్టల నుండి రంగు మసకబారదు. వాటి మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.


**ఎండలో నేరుగా ఆరబెట్టవద్దు:**

తరచుగా ప్రజలు బట్టలు ఉతికిన తర్వాత వాటిని ఎండలో నేరుగా ఆరబెడతారు. నల్లటి బట్టలతో ఈ తప్పు చేయకండి. అవి ఒక్కసారి ఉతికితే నీరసంగా, నిర్జీవంగా కనిపించడం ప్రారంభిస్తాయి. వాటిని ఎల్లప్పుడూ నీడలో ఆరబెట్టండి. ఇది సూర్యకిరణాలు నేరుగా బట్టలపై పడకుండా నిరోధిస్తుంది. బట్టల రంగు, నాణ్యత క్షీణించదు.

**ఉప్పు వాడండి**

ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి దుస్తులను చేతితో ఉతకడం ఎల్లప్పుడూ మంచిది. ఇది బట్టల నాణ్యతను చెడగొట్టదు. అలాగే నల్లటి బట్టలు ఎక్కువ కాలం ఉంటాయి. మీరు వాటిని యంత్రంలో ఉతుకుతుంటే వాటిని సున్నితమైన రీతిలో ఉతకడం మంచిది.

## వర్సిటీల ప్రక్షాళన ఇలా మొదలుకావాలి




కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో విశ్వవిద్యాలయాలను శుద్ధి చేయాలని ఆంధ్రజ్యోతిలో ఇటీవల ఒక రచయిత రాశారు. విశ్వవిద్యాలయాలకు రాజకీయ వాతావరణం కాకుండా విద్యా వాతావరణం అవసరమనేది నిజం. తదనుగుణంగా, అతిథి అధ్యాపక వ్యవస్థ ప్రక్షాళనతోనే ఆ కార్యాచరణ మొదలుకావాలి. ఒక విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల సగటు వయస్సు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుంది. కొన్ని సందర్భాల్లో 55 సంవత్సరాల వరకూ ఉంటుంది. వారు దాదాపు 20 ఏళ్ల క్రితం తమ పీహెచ్‌డీలను పూర్తి చేసుకొని ఉంటారు. అయినా వారు దేశంలోని ప్రభుత్వ/ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవిని పొందలేకపోయారంటే, సమర్థత కొరవడడం వల్ల, వారు రాష్ట్రం వెలుపల ఏ పదవికీ దరఖాస్తు చేసుకోలేదని భావించవచ్చు. ఇక, ఈ అతిథి అధ్యాపకులలో ఎంతమంది లేదా పరీక్షలో అర్హత సాధించారు? చాలా తక్కువ. అర్హత సాధించిన వారు కూడా అనేక ప్రయత్నాల తర్వాతే క్లియర్ చేశారు. ఉదాహరణకు 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించినప్పుడు అతిథి అధ్యాపకులలో ఎక్కువమంది ఈ పరీక్షలో అర్హత సాధించనేలేదు. పైగా వీరిలో చాలామంది ఆంగ్లంలో ఉపన్యసించలేరు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 79 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులున్నారు. తరచుగా వారు ఈ అతిథి అధ్యాపకులు అర్థం కాని ప్రాంతీయ భాషలో తమకు బోధిస్తున్నారని వైస్ ఛాన్సలర్‌కు ఫిర్యాదులు చేశారు. అతిథి అధ్యాపకులు భారతీయ విద్యార్థులు కాపీ చేయడాన్ని ప్రోత్సహిస్తారని కూడా విదేశీ విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఒక విద్యార్థి కాపీ చేయడానికి సహకరిస్తూ ఒక గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యుడు పట్టుబడ్డాడు కూడా. ఈ అధ్యాపకుల్లో అత్యధికులు ఆంగ్లంలో వ్యాసం రాయలేరు, ఆంగ్లంలో పుస్తకం చదవలేరు. కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులకు ఉన్నత విద్యలో మార్పు గురించి అవగాహన లేదు. వీరిలో చాలామంది దేశంలోని ఉన్నతవిద్యా సంస్థలను సందర్శించలేదు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్ పత్రాన్ని సమర్పించలేదు. విశ్వవిద్యాలయాలలోని అతిథి అధ్యాపకులలో ఎక్కువ మంది రాజకీయ లేదా కుల కారణాల ద్వారా ప్రవేశించారు. అతి తక్కువమంది మాత్రమే అర్హతల కారణంగా విశ్వవిద్యాలయాలలో చేరారు. ఇచ్చిన మొదటి నివేదికలోని సిఫార్సులలో ఒకటి విశ్వవిద్యాలయంలో 'ఇన్ బ్రీడింగ్' తగ్గించడం. అంటే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వంటి విశ్వవిద్యాలయ పోస్టులను రాష్ట్రం వెలుపలి వ్యక్తులతో భర్తీ చేయాలి. ఆ సిఫార్సుకు వ్యతిరేకంగా, స్థానిక వ్యక్తులనే నియమిస్తున్నారు. వాస్తవానికి, అతిథి అధ్యాపకులలో ఎవరికీ సేజ్, రౌట్లెడ్జ్, స్ప్రింగర్ వంటి అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన జర్నల్స్‌లో ప్రచురణలు లేవు. అనర్హులైన అతిథి అధ్యాపకులను తొలగించడం ద్వారా విశ్వవిద్యాలయాల ప్రక్షాళన ప్రారంభించాలి. విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి కొత్త ప్రభుత్వం విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సమగ్ర ఎంపిక ప్రక్రియ చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు గత వైభవాన్ని తిరిగి పొందాలి. ముఖ్యంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం దాని వందవ సంవత్సరంలో సంస్కరణలను చేపట్టాలి. భావితరాలకు రోల్ మోడల్‌గా మారే విద్యా పదవుల్లో ప్రతిభ ఉన్న వ్యక్తులను నియమించాలి.

## బాలకార్మికతకు అంతమెప్పుడు



ఈ రోజు అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం. అంటే బానిస సంకెళ్ళను తెంచుకొని, మూసిన కనురెప్పలు విప్పుకొని, రెక్కలు కట్టుకొని స్వేచ్ఛా విహంగాలై చిన్నారులు ఎగిరిపోవాల్సిన రోజు ఇది. ఈ ప్రపంచంలో అత్యంత దయనీయమైన విషయం ఏదైనా ఉందీ అంటే అది బాలకార్మిక వ్యవస్థ. రేపటి తరం అని మురుస్తున్న ఆ భవిష్యత్ తరం వేరే దిక్కులేక అన్నమో రామచంద్రా అంటూ రోడ్డున పడడం ప్రపంచంలో అన్నింటినీ మించిన విషాదం. పాపం, పుణ్యం, ప్రపంచ మార్గం ఏదీ తెలియని బాలలు మోయలేని భారాన్ని మోస్తున్నారు. పలకా బలపం పట్టాల్సిన చేతులు పత్తి చేలల్లో మగ్గిపోతున్నాయి. చెంగు చెంగున గంతులు వేయాల్సిన బాల్యం ఇటుక బట్టీల్లో మసిబారిపోతోంది. కాఫీ హెూటళ్లలో, కారా?నాల్లో, ఇంకా కాదంటే ఖరీదైన ఇళ్ళల్లో పసిబతుకులు వసివాడి పోతున్నాయి. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా 160 మిలియన్ల మంది బాలలు బాలకార్మిక వ్యవస్థ విషవలయంలో చిక్కుకున్నారని యూనిసెఫ్ లెక్కలు తెలియజేస్తున్నాయి. దీనర్థం ప్రపంచంలోని ప్రతి పదిమందిలో ఒక పసిప్రాణం బాలకార్మిక వ్యవస్థకు బలైపోతోంది. ఇది స్వయంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన గణాంకాలు. బాలలను శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అణచివేసి, శ్రమదోపిడీకి పాల్పడుతున్న ధనిక, పెట్టుబడీదారీ వర్గం బాలకార్మిక వ్యవస్థను పెంచి పోషిస్తోంది. బట్టీల్లోనూ, గనుల్లోనూ, కారా?నాల్లోనూ, కార్యాలయాల్లోనే కాదు... చివరకు అక్రమ రవాణా ద్వారా చిన్నారులపై లైంగిక దోపిడీ కూడా సర్వసాధారణంగా మారిపోయింది. దీన్ని అడ్డుకునేందుకు అరాకొరా చర్యలే తప్ప, పూర్తిస్థాయిలో, చిత్తశుద్ధితో జరుగుతున్న పనులు చాలా తక్కువ. బాలకార్మిక వ్యవస్థకు ప్రధానమైన కారణం పేదరికం. రెక్కలు ముక్కలు చేసుకున్నా కడుపు నిండని జీవితాలు చిట్టి చేతుల చిన్నారులను పనుల్లోకి దింపుతున్నాయి. దీనికి తోడు నిరక్షరాస్యత చిన్నారులను బడులవైపు కాకుండా పనుల వైపు మళ్ళిస్తోంది. యావత్ ప్రపంచాన్ని కుదిపేస్తోన్న చైల్డ్ లేబర్ సమస్యని ప్రపంచ దేశాలు దశాబ్దాల క్రితమే గుర్తించినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గణాంకాలకే పరిమితమైంది. ఈ నేలపైన పుట్టిన ప్రతి బిడ్డకీ జీవించే హక్కు ఉంటుంది. బాలలకు విద్య, ఆరోగ్యం... రాజ్యాంగం కల్పించిన హక్కులు. బాలకార్మిక వ్యవస్థ చిన్నారుల ప్రతి హక్కునీ హరించివేస్తోంది. కానీ పేదరికంలో జన్మించిన ప్రతి చిన్నారికీ ఇవేవీ వర్తించడం లేదు. బాలకార్మిక నిషేధ చట్టం పనితీరు, చట్టానికి వ్యతిరేకంగా పనిచేయించుకుంటున్న వారికి వేస్తున్న శిక్షలను బట్టి అంచనా వేయవచ్చు. ఇక స్వంత కుటుంబాల్లోనే బాలకార్మికులుగా మిగిలిపోతున్నవారు మన దేశంలో కోకొల్లలు. తల్లిదండ్రులు కూలికిపోతే, బడిమానేసి, బిడ్డల సంరక్షణ చేస్తున్న చిన్నారుల సంఖ్య మనదేశ పాలకుల లెక్కలకు అందనిది. బడ్జెట్ కేటాయింపుల్లో దేశంలో సంగతి సరే, ప్రపంచవ్యాప్తంగా చూసినా సామాజిక రక్షణ నగదు ప్రయోజనాలు (సోషల్ ప్రొటెక్షన్ క్యాష్ బెనిఫిట్స్) పొందుతున్న బాలలు 26.4 శాతం మాత్రమే. ఇక పేదల ఇళ్ళు గడవని స్థితిలో ప్రభుత్వ పథకాల కోసం ఎదురుచూస్తున్న స్థితి. పేదలు బతుకు గడవని స్థితిలో తమ బిడ్డలనే బానిసలుగా మారుస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం తప్ప మరో మార్గమే లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టం చేసి చేతులు దులుపుకునే పరిస్థితి నుంచి దేశం బయటపడాలంటే బడ్జెట్ కేటాయింపులపై దృష్టి సారించాలి. అలాగే వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, నైపుణ్యం లేమితో బాధపడుతున్న మన దేశంలో భవిష్యత్ తరాల చదువుకి ప్రాధాన్యత అత్యంత ఆవశ్యకం. చిన్నారులను విజ్ఞానవంతులుగా తయారుచేయడంలో తొలి అడుగు అక్షరాస్యతను పెంపొందించడం. బడుల నుంచి దూరమవుతోన్న బాలలను గుర్తించి పాఠశాలల్లోకి వారు అడుగిడే ప్రయత్నం చేయడం. నాణ్యమైన చదువుని పిల్లలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయం గుర్తించే వరకూ సమైక్యంగా పోరాడటం. ఇందుకు సుదీర్ఘ కార్యాచరణని రూపొందించుకొని ముందుకు సాగాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.



# ఫోటో దిగితే పెళ్లి చేసేస్తారా? పెళ్లి రూమర్లపై త్రిష అసహనం

త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి.

హీరోయిన్ త్రిష కృష్ణన్ కు ఉన్న క్రేజ్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. దాదాపు 20 ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉన్న త్రిష ఇప్పటికీ యంగ్ హీరోయిన్లతో సమానంగా పోటీ పడి, విభిన్న పాత్రలతో ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఇప్పటికీ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న త్రిష నాలుగు పదుల వయసు దాటినా ఇంకా పెళ్లి చేసుకోలేదు. త్రిష పెళ్లిపై కొన్నాళ్లుగా రూమర్లు త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి. త్రిష ఓ స్టార్ హీరోతో ప్రేమలో ఉందని, త్వరలోనే అతన్ని పెళ్లి చేసుకోబోతుందని అంతేకాకుండా త్రిష రాజకీయాల్లోకి కూడా వస్తుందని వార్తలొస్తున్న నేపథ్యంలో ఈ వార్తలపై త్రిష రియాక్ట్ అయ్యారు. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇలాంటివి చూస్తుంటే అసహ్యంగా ఉంది తన పెళ్లి, రాజకీయ అరంగేట్రం గురించి వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని త్రిష క్లారిటీ ఇచ్చారు. ఫ్రెండ్స్ తో దిగిన ఫోటోలను వేరేలా భావించి, దానికి అవాస్తవ కథనాలను జోడించి ప్రచారం చేస్తున్నారని, నేను ఎవరితో ఫోటో దిగితే వారితో పెళ్లి జరిగినట్టేనా? ఇంకా ఎంతమందితో నా పెళ్లి చేస్తారంటూ అం గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? పెళ్లి వార్తలపై స్వయంగా త్రిష క్లారిటీ ఇవ్వడంతో ఇప్పటికైనా ఈ రూమర్లు ఆగుతాయేమో చూడాలి. ఇక అమ్మడి కెరీర్ విషయానికొస్తే త్రిష చాలా కాలం తర్వాత తెలుగు సినిమాలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న విశ్వంభర మూవీలో త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సోషియో ఫాంటసీ మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

RX 100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి.

100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి. ఆయన ఇప్పుడు తన నాలుగో సినిమా 4 కోసం ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్ కొద్ది వారాల క్రితమే ప్రకటించినా, అసలు సస్పెన్స్ మాత్రం హీరో, హీరోయిన్ల గురించే నడిచింది. ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు తెరదించుతూ, టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ఇద్దరు క్రేజీ స్టార్ కిడ్స్‌ను మేకర్స్ అధికారికంగా పరిచయం చేశారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా నేషనల్ సెన్సేషన్ రషా థడానీని స్వాగతిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈమె 90ల నాటి స్టార్ హీరోయిన్ రవీనా టాండన్, ప్రముఖ నార్త్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ థడానీల కుమార్తె. ఇప్పటికే 'ఆజాద్' అనే హిందీ చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన రషా, ఉయ్ అమ్మా పాటతో సోషల్ మీడియాను షేక్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో రషా ఒక బైక్‌పై చాలా స్టైలిష్, రగ్డ్ లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇక ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతున్న హీరోది కూడా ఇండస్ట్రీలో చాలా పెద్ద బ్యాక్‌గ్రౌండ్. సూపర్ స్టార్ కృష్ణ గారి మనవడు, దివంగత రమేష్ బాబు గారి కుమారుడు అయిన జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. ఇలా ఘట్టమనేని మూడో తరం వారసుడు, రవీనా టాండన్ కూతురు కలిసి నటిస్తుండటం ఈ ప్రాజెక్ట్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది. దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రాన్ని తన మార్క్ స్టైల్‌లో ప్లాన్ చేశారు. ఇది ఒక ఇంటెన్స్ లవ్ స్టోరి అని కొండల నడుమ చాలా సహజంగా సాగుతుందని చిత్ర బృందం తెలిపింది. ముఖ్యంగా, తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలను చాలా బలంగా రాసుకునే అజయ్ భూపతి, ఈ సినిమాలో కూడా రషా థడానీ కోసం ఒక పవర్‌ఫుల్, ఇంటెన్స్ రోల్‌ను సిద్ధం చేశారని సమాచారం. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ భారీ డెబ్యూ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్‌లోని ఇద్దరు దిగ్గజ నిర్మాతల అండ దొరికింది. లెజెండరీ ప్రొడ్యూసర్ సి. అశ్విని దత్ (వైజయంతీ మూవీస్) ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, 'చందమామ కథలు' బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ కాంబినేషన్ చూస్తుంటే, ఇది డెబ్యూ సినిమా అయినా నిర్మాణ విలువలు ఏమాత్రం తగ్గకుండా భారీగా ఉండనున్నాయి. ఈ కొత్తతరం ప్రేమకథ రెగ్యులర్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. సినిమా అసలు టైటిల్‌ను, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇక స్టార్ కిడ్స్, స్టార్ డైరెక్టర్, స్టార్ ప్రొడ్యూసర్స్ కలయికలో వస్తున్న ఈ సినిమా రాబోయే అప్డేట్స్ తో ఎలాంటి హైప్ ని క్రియేట్ చేస్తుందో చూడాలి.

# నాగార్జున ఫ్యామిలీ మెంబెర్ డిజిటల్ అరెస్ట్.. కింగ్ షాకింగ్ కామెంట్స్!





పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నేపథ్యంలో సినీపెద్దలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్టార్ నటుడు, నిర్మాత అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడి వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వెబ్ సైట్ వెనకున్న మాస్టర్ మైండ్ ఇమ్మడి రవి వద్ద ఉన్న హార్డ్ డిస్క్ లో సుమారు 21 వేల సినిమాలు ఉన్నాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించడం షాకింగ్ గా మారింది. అనంతరం అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? ఈ సందర్భంగా... ఐబొమ్మతో సినిమా పైరసీ అనేది కేవలం రూ.20 కోట్ల కోసం చేసిన పని కాదని.. దీని వెనుక అంతర్జాతీయ రాకెట్, అంతర్జాతీయ మోసం ఉందని తెలిపారు. అతని వద్ద 50 లక్షల మంది సబ్ స్క్రైబర్స్ ఉన్నారని సీపీ సజ్జనార్ తెలిపారని.. అంటే వారందరి పర్సనల్ డేటా పూర్తిగా వాళ్ల వద్ద ఉన్నట్లేనని అన్నారు. ఈ నేపథ్యంలో తన కుటుంబంలో జరిగిన షాకింగ్ విషయాన్ని పంచుకున్నారు. ఇందులో భాగంగా... సుమారు ఆరేడు నెలల క్రితం తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఆల్ మోస్ట్ రెండు రోజులు డిజిటల్ అరెస్ట్ చేశారని నాగార్జున తెలిపారు. దీని వెనుకున్న వ్యవస్థ పక్కాగా పని చేస్తుందని.. ఇందులో తొలుత ట్రాప్ చేస్తారని, బలహీనతలు తెలుసుకుంటారని.. ఈ క్రమంలో క్రెడిట్ కార్డ్ వివరాలతో పాటు అన్ని వివరాలు సంపాదిస్తారని అన్నారు. పైరసీ లో సినిమాలు చూపించడం అనేది బిగ్ ట్రాప్ అని తెలిపారు. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! తన ఇంట్లో ఫ్యామిలీ మెంబర్ కీ ఈ సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించినట్లు నాగార్జున తెలిపారు. దీంతో పోలీసులు లైన్ లోకి రాగానే.. డిజిటల్ అరెస్ట్ కు ప్రయత్నించినవాళ్లు వెంటనే మాయమైపోయారని అన్నారు. అయితే, తర్వాత వాళ్లను ట్రేస్ చేయడం కుదరలేదని.. వాళ్లు అంత పగడ్బందీగా ఉన్నారని నాగ్ వివరించారు. పైరసీ సినిమా వెబ్ సైట్ నిర్వాహకులు.. జనాలకు ఏదో ఉచితంగా సినిమాలు చూపించాలని కాదని, దీని వెనుక బిగ్ ప్లాన్ ఉంటుందని, ఇందులో భాగంగా వేల కోట్ల రూపాయలు సంపాదన లక్ష్యం ఉంటుందని, ఇమ్మడి రవి వద్ద దొరికిన రూ.3 కోట్లు వాళ్ల సంపాదనలో 'చిల్లర' అని నాగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఆంధ్ర కింగ్ తాలూకా.. రామ్ కాన్ఫిడెన్స్ ఏ లెవెల్లో ఉందంటే..



'ఇస్మార్ట్ శంకర్' తర్వాత రామ్ పోతినేని నుంచి వస్తున్న ప్రతీ సినిమాపై అంచనాలు భారీగానే పెరుగుతున్నాయి. ఎందుకంటే అతను ప్రతీ సినిమాతో కొత్త తరహా ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేస్తున్నాడు. అందుకే ఈసారి ఆంధ్రా కింగ్ తాలుకా సినిమాపై కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. బడా హిట్స్ అందించిన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సినిమా కావడంతో, 'ఆంధ్ర కింగ్ తాలూకా'పై ట్రేడ్ వర్గాల్లో సైతం గట్టి బజ్ నడుస్తోంది. ఇది రొటీన్ మసాలా సినిమా కాదు, "బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్" (ఒక అభిమాని బయోపిక్) అనే కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమా ఔట్‌పుట్‌పై హీరో రామ్, నిర్మాతలు ఎంత నమ్మకంతో ఉన్నారంటే, ముందుగా ప్రకటించిన నవంబర్ 28కి బదులుగా, ఒక రోజు ముందే.. అంటే నవంబర్ 27నే సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే రామ్ ఫైనల్ కాపీ చూసుకున్నాడట. ఎక్కడ బోర్ కొట్టకుండా పర్ఫెక్ట్ టైమింగ్ లో సినిమా కొనసాగుతుందట. ఇక ఈసారి హిట్టు గ్యారెంటీ అనే నమ్మకంతో రామ్ ఉన్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. కాన్ఫిడెంట్ వచ్చాకనే అనుకున్న డేట్ కంటే ముందుగానే సినిమాను రిలీజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఈ నమ్మకానికి తగ్గట్టే, వివేక్ మెర్విన్ అందించిన పాటలు కూడా ఇప్పటికే చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. రామ్, మైత్రీ సంస్థల ఇంతటి నమ్మకానికి అసలు కారణం దర్శకుడు మహేష్ బాబు పి అని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఆయన రాసుకున్న ఈ అభిమాని బయోపిక్ కథ, భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా చాలా కొత్తగా ఉందట. దర్శకుడు మహేష్ బాబు ఈ యూనిక్ పాయింట్‌ను అద్భుతంగా డీల్ చేశారని, అందుకే రామ్ ఈ ప్రాజెక్ట్‌ను అంతగా నమ్మాడని తెలుస్తోంది. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ సినిమా కేవలం రామ్ ఇమేజ్‌పైనే కాకుండా, కథనంపై బలంగా ఆధారపడి ఉంటుందని సమాచారం. "ప్రేక్షకులు ఈ సినిమాలో తమను తాము చూసుకుంటారు" అని మైత్రీ మూవీ మేకర్స్ చెబుతుండటం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ వినూత్న కథకు కన్నడ స్టార్ ఉపేంద్ర లాంటి పవర్‌ఫుల్ యాక్టర్ కీలక పాత్రలో నటించడం సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించింది. సాంకేతికంగా కూడా ఈ సినిమాకు టాప్ టీమ్ పనిచేసింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ దీనికి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఇప్పటికే పాటలతో హైప్ తెచ్చిన టీమ్, నవంబర్ 18న కర్నూలులో భారీ ఎత్తున పబ్లిక్ ఈవెంట్ నిర్వహించి ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. ఏదేమైనా సరికొత్త కాన్సెప్ట్ లో నెవ్వర్ బిఫోర్ అనే కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలుకా మంచి హైప్ క్రియేట్ చేసుకుంటోంది. ఇక నవంబర్ 27న రాబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఎలాంటి కొత్త అనుభూతిని ఇస్తుందో చూడాలి.



# వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా!

మాస్ ఇమేజ్ ఉన్న రవితేజ భర్తమహాశయులు లాంటి కాన్సెప్ట్ లో నటిస్తుండటంతో? కథలో రాజా పాత్ర ఎలా ఉంటుంది? అన్నది అందరిలోనూ ఓ సస్పెన్స్. ఈ కథను డీల్ చేస్తోన్న కిషోర్ తిరుమల సెన్సిబుల్ డైరెక్టర్. ఎలాంటి పాయింట్ అయినా సున్నితంగా అందంగా చెప్పడం అతడి ప్రత్యేకత. డిజాస్టర్ అనే సినిమా ఇంత వరకూ అతడి ఖాతాలో లేదు. భర్త మహాశయులు అనే టైటిల్ ని బట్టే ఇదో ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని తెలుస్తోంది. కానీ అందులో కిషోర్ మార్క్ తప్పని సరి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈ సినిమా రవితేజ మాస్ యాంగిల్ కి కాస్త దూరం జరిగి పని చేస్తున్నాడా? అన్న సందేహం అందరిలో ఉంది. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? వరుస ప్లాప్ ల పరంపరలో భర్తమహాశయులు ఉపశమనం ఇస్తుందనే అంచనాలు ఉన్నాయి. రిలీజ్ కు ముందు దీన్ని ఓ పాజిటివ్ సైన్ గాచెప్పొచ్చు. ఇదే పరంపరలో మరో క్లాసిక్ డైరెక్టర్ రవితేజకు జత అయ్యాడు. అతడే శివ నిర్వాణ. ఇద్దరి కాంబినేషన్ లో ఓ క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కుతుందంటూ ప్రచారం మొదలైంది. క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజకు కొత్తేం కాదు. ఇప్పటికే ఈ జానర్ లో చాలా సినిమాలు చేసాడు. కానీ శివ నిర్వాణకు మాత్రం కొత్త ప్రయత్నమనే చెప్పాలి. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! ఇంత వరకూ శివ కేవలం క్లాసిక్ లవ్ స్టోరీలు మాత్రమే డీల్ చేసాడు. తన ప్రేమ కథని తెలివిగా ఎమోషన్ తో ప్రేక్షకులకు కనెక్ట్ చేసాడు. ఖుషీ సహా అదే ప్యాట్రన్ లో సాగినా డివైడ్ టాక్ తో బయట పడింది. నానితో టక్ జగదీష్ అంటూ యక్షన్ డ్రామా ప్రయత్నించాడు కానీ ఫలించలేదు. ఈ జానర్ శికు పూర్తిగా కొత్త. మరి క్రైమ్ థ్రిల్లర్లలో ఆరితేరిన రవితేజను శివ ఎంత కొత్తగా చూపిస్తాడు? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. క్రైమ్ థ్రిల్లర్ జానర్లు ఆడియన్స్ కొత్తేం కాదు. సస్పెన్స్ థ్రిల్లర్స్, ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాలకు ఈ మధ్య కాలంలో ట్రెండింగ్ సబ్జెక్ట్ లుగా మారాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? వాస్తవ సంఘటనల స్పూర్తితో కథలు అల్లి ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లేతో ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేస్తున్నారు.క్రైమ్ జానర్లో ప్రేక్షకులకు వీలైనంత కొత్త అనుభూతిని పంచడం కోసం రైటర్స్ కం మేకర్స్ ఎంతో గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. మరి రవితేజ కోసం శివ రాసిన క్రైమ్ థ్రిల్లర్ ఎంత కొత్తగా ఉంటుంది? క్రైమ్ కథల్లో శివ ఎంత ఇన్నో వేటివ్ గా ఉన్నాడు? అన్నది చూడాలి. అలాగే క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజ మార్క్ యాక్షన్ ఎలివేషన్ ఎలాగూ ఉంటుంది. కిషోర్ ఫ్లేవర్ నుంచి బయటకు రాగేనే రాజా వెంటనే మళ్లీ ఓల్డ్ గెటప్ లోకి ఎక్కిపోతాడు.



# సంచలన వెబ్ సిరీస్ లో తమన్నా-కాజల్!

## కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్.

మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అతిది రావు హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్ ఇలా బాలీవుడ్ భామలందర్నీ ఒకే ఫ్రేమ్ లో హీరామండి: ది డైమండ్ బజార్ లో సంజయ్ లీలా భన్సాలీ ఎంత అందంగా..అద్భుతంగా ఆవిష్కరిం చాడో చెప్పాల్సిన పనిలేదు. తొలి భాగం సీజన్ లో ఒక్కో పాత్ర ఒక్కో ఆణిముత్యంలా హైలైట్ అయింది. అందాల తారలంతా ఆ కథలో మహారాణుల్లా అలరించారు. ఓ పాత కథని సంజయ్ చెప్పడంతో ఇప్పటి జనరేషన్ కి కనెక్ట్ అవుతుందా? లేదా? అని రిలీజ్ కు ముందు ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! సీక్వెల్ సన్నాహాల్లో సంజయ్ లీలా భన్సాలీ: కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్. తాజాగా ఇప్పుడీ సిరీస్ కు సీక్వెల్ కూడా ముస్తాబవుతుంది. మరికొన్ని రోజుల్లో సీక్వెల్ పట్టాలెక్కుతుందని రచయితల్లో ఒకరైన విభుపూరి తెలిపారు. ప్రస్తుతం సీక్వెల్ స్క్రిప్ట్ దశలో ఉంది. త్వరలోనే షూటింగ్ కి సంబంధించిన వివరాలు తెలియజేస్తాం అన్నారు. సీక్వెల్ లో యధావిధిగా పాత పాత్రలు కొనసాగుతాయి. అయితే వాటితో పాటు, మరికొన్ని కొత్త పాత్రలు యాడ్ కానున్నాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? సౌత్ మార్కెట్ కోసమా? ఈ నేపథ్యంలో రెండు పాత్రలకు సౌత్ లో ఎంతో ఫేమస్ అయిన మిల్కీబ్యూటీ తమన్నా, చందమామ కాజల్ అగర్వాల్ ను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు పాత్రలు కూడా తొలి భాగం పాత్రలకు ధీటుగా మలుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకించి వీరిదర్నీ ఎంపిక చేసుకోవడానికి ఓ కారణం కూడా వినిపిస్తోంది. సౌత్ లో మరింతగా హీరామండి కనెక్ట్ అవ్వాలంటే కాజల్, తమన్నా లాంటి వారి సహకారం అవసరమని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరంగా ఇద్దరు సీక్వెల్ కు ప్లస్ అవుతారు. రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' మేనియా.. పెరుగుతున్న వసూళ్లు! ఆ భామలకు తగ్గ నటీమణులే: ఇద్దర్నీ కూడా ఆ పాత్రలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ సంజయ్ భావిస్తున్నాడుట. ఇప్పటికే సౌత్ లో తమన్నా, కాజల్ అగర్వాల్ నటులుగా ఎగ్జిట్ అయ్యారు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తే నటించడం తప్ప! మునుపటిలా ప్రయాణం చేయడం లేదు. ఇలాంటి తరుణంలో హీరామండి లాంటి సిరీస్ లో ఛాన్స్ అంటే గొప్ప అవకాశంగానే భావించొచ్చు. ఇలాంటి సిరీస్ లు వాళ్ల కెరీర్ కు ఎంతో దోహదం చేస్తాయి. హీరోయిన్లుగా, ఐటం భామలగా కోలీవుడ్ సహా టాలీవుడ్ లోనూ సత్తా చాటారు. కాజల్ వయసు ఇప్పటికే 40 దాటగా, తమన్నా 35 క్రాస్ చేసింది. హీరామండి లో ఇప్పటికే భాగమైన వారి వయసు కూడా 35 నుంచి 40 ఏళ్లు పైబడిన వారే. వారందరికీ తమన్నా, కాజల్ సరితూగే నటులే.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559